ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003
ఉదయం ★ ★
Regd: A-394

File Copy
Hyd. A. P.
110163

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: కె. ఆర్. నందగోపాల్

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాజుయల్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం. 1కి	4-00
(100 అం. 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండరు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 1 సంచిక: 337 :: సికిందరాబాద్, 12-9-1961 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

కెన్నెడీ-క్రుష్చేవ్ సమావేశం జరుగుతుందని నెహ్రూ విశ్వాసం

బెర్లిన్ సమస్య యుద్ధానికి దారి తీస్తుందనుకోవటం వెర్రితనమని ప్రకటన

తృతీయరాజ్య కూటమి సమస్య బెల్గ్రేడ్‌లో చర్చకే రాలేదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

ప్రపంచంలోని రెండుకూటములకు నాయకత్వం వహించిన వారిరువురి సమావేశం జరిగితీరుతుందనే విశ్వాసాన్ని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు.

విదేశాల పర్యటననుంచి యిక్కడకు తిరిగి రావటంతోనే, పాలం విమానాశ్రయం వద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "యీ విషయంలో అభిప్రాయభేదాలు వుండటంగాని, అది యుద్ధానికి దారితీస్తుందని గాని అనుకోవటం వెర్రితనం కాగలదు" అన్నారు.

బెల్గ్రేడ్‌లో జరిగిన తటస్థదేశాల శిఖరాగ్ర సమావేశం బాలా ఉద్రిక్త పరిస్థితిని, పర్యావరణమును ఎదుర్కొవలసి వచ్చింది. అనాడు పరిస్థితి మరీ తీవ్రంగా క్లిష్టంగా వున్నది గూడా. ఐతుకా యిప్పుడు పరిస్థితి కొంత మెరుగైందని తోస్తున్నది కాని యీ క్షణాన్నైనా పరిస్థితి మళ్ళీ మరింతగా విషమించ జేయడానికి ఏదైనా జరుగవచ్చు అన్నారు.

బెర్లిన్ సమస్య

బెర్లిన్ సమస్య పరిష్కారానికి రాజీమార్గం ఏమైనా వున్నదా? అని ఒక విలేకరి అడుగగా "అది అగ్రరాజ్యాలు అన్వేషించవలసి వుంటుంది. వేనేలా కనుగొనలమనుకుంటూ, ఆ సమస్యపై యుద్ధం వస్తుందనుకోవటం అత్యుక్తితోగూడిన వెర్రితనమే కాగలదన్నారు.

అణ్వాయుధ పరీక్షలు తిరిగి ప్రారంభించవలసి రావటం తనకు బాలా బాధాకరంగా వున్నదని ఐక్యరంగంగానే సోవియట్ ప్రధాని అన్నారు.

అణ్వాయుధ పరీక్షల నిషేధముకు సంబంధించి సోవియట్ రష్యా సుదీర్ఘమైన మూడవలు జెనీవా సమావేశంలో చేసింది. పాటవ పరీక్షలు పునరుద్ధరించిన రెండు రోజులకి రష్యా యీ మూడవ చేసిందన్నారు. అణ్వాయుధ పాటవ పరీక్షల నిషేధం విషయమై బెల్గ్రేడ్ సమావేశం తీర్మాన ప్రభావం క్రుష్చేవ్ పై యేమున్నదో చెప్పలేమన్నారు. అయన మనసులో యేముందో యెవరి కెరుక?" అన్నారు ఆ బెల్గ్రేడ్ తీర్మానాన్ని ఆమోదించాలని గాని, త్రోసివేయాలని గాని మేము అడుగలేదు. అన్నారు

మీరు అనుకున్న దానికంటే ముందుగానే వాషింగ్‌టన్‌కు వెళ్ళారా అని ప్రశ్నించగా, దానికి ప్రత్యేకమైన కారణం యేమీ కన్పించటం లేదన్నారు.

బెల్గ్రేడ్ సమావేశం విఫలమైందని గాని విరాళ కలిందనిగానీ అనుకోరాదు. అలాంటి సమావేశాలలో ఆశ్చర్యకరమైన ఫలితాలు ఆశించ దగదనీ అంటూ ఒక విధంగా చెప్పాలంటే బెల్గ్రేడ్ సమావేశం విజయవంతమైందని అన్నారు.

వైనాయకుడు మావే-సు-టుంగ్ పర్యటనం రష్యాలో ఉన్నాడన్న వార్తల పూర్తిగా ఆధారం హీనమని ఖండించారు.

క్రుష్చేవ్‌తో జరిపిన సంభాషణలో కెన్నెడీ క్రుష్చేవ్ సమావేశం జరుగుతుందనే అభిప్రాయాన్ని క్రుష్చేవ్ మీకు కల్గించారా అన్న ప్రశ్నకు జవాబు చెబుతూ అలాంటి అభిప్రాయం మనస్పష్టంగా కల్గించక పోయినా ఉభయ నాయకుల సమావేశం జరుగుతుందనే భావిస్తున్నానన్నారు. కెన్నెడీ - క్రుష్చేవుల సమావేశం జరగటానికి వారిరువురిలో యెవ్వరూ కూడా వ్యతిరేకించటం లేదన్నారు. ఒక్క డీగాల్ విషయంలో ఆయన అభిప్రాయం ఏమిటో నేను చెప్పలేనుగాని మిగతా వారందరూ ఈ నాయకద్వయ సమావేశానికి సుముఖం గానే ఉన్నారని శ్రీ నెహ్రూ అన్నారు.

అక్యరాజ్య సమితి సమావేశానికి మీరు వెళ్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా ఎటూ కెన్నెడీతో చర్చలకు అమెరికా వెళ్తున్నాను కాబట్టి అక్కడ సంయుక్త సమితి సమావేశాలలో ఒకరోజు పాల్గొంటామన్నారు.

పోలియట్ వ్యోమయాత్రికులు గగారిన్, టిటోవ్‌లు ఇండియాకు ఎప్పుడు వచ్చేది తెలియదన్నారు.

మూడవ కూటమి

బెల్గ్రేడ్ సమావేశంలో మూడవ రాజ్య కూటమి ఏర్పాటు చేసే ప్రసక్తి చర్చకు రాలేదన్నారు అలాంటి ఆలోచనలకు తాను మొదటి నుంచి విముఖుడనంటూ, యీ విషయంలో ఇరాక్ విదేశాంగ మంత్రి అన్నాడంటూ వైనా పత్రికల్లో పడిన వార్తలను శ్రీ నెహ్రూ ఖండించారు.

సూరంపూడి కొట్లాట

ఊరేగింపుతో శవాలను తోడ్కొనివెళ్లిన వైనం

విజయవాడ, సెప్టెంబరు 11

నిన్న సూరంపూడిలో జరిగిన కొట్లాటలో ముగ్గురు మరణించారనీ 17 మందికి గాయాలైనవనీ ఇక్కడి పోలీసులకు ఇవాళ వర్తమానం అందింది.

గాయపడిన 17 మందిలో ఆస్పత్రిలో చేర్చారు. వారంతా కోలుకొంటూనే ఉన్నారు.

మరణించినవారి శవాలను శవపరీక్షానంతరం వారి బంధువులకు అప్పగించారు.

కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యంలో శవాలను గొప్ప ఊరేగింపులో తోడ్కొని వెళ్లారు.

ఊరేగింపుల్లో గ్రామం గప్పవరం మధ్యగల అతర్గంలో వున్నది. ఈ ఊరేగింపు నుంచి కావనపక్షకు తిన్నికైవత్ పచ్చలవల్లి సుందరయ్య ఈ ఊరేగింపుకు వాయకత్వం వహించారు.

ఒక భూమి వ్యవహారంలో ఏర్పడిన తగాదా ఫలితంగా యీ కొట్లాట జరిగింది. నిన్న ఇరువర్గాల వారు ఘాటుగా మాట్లాడుకోటానికి సమావేశమైనారు. కాని చర్చలలో మాటా మాటా పెరిగి కొట్లాట జరిగింది. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

రబ్బరు ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

14 మందికి గాయాలు

బొంబాయి, సెప్టెంబరు 11

ఇక్కడికి సమీపానగల కుర్లా రబ్బరు ఫ్యాక్టరీ గిడంగిలో అగ్నిప్రమాదం సంభవించిన కారణంగా 14 మందిగాయపడినట్లు తెలుస్తున్నది.

షోంబేకి సమితి శ్రీముఖం

కటాంగా అధ్యక్షుని తిరస్కారం

ఎలిజబెత్‌విల్లి, సెప్టెంబర్ 11

ఇవాళ బయలుదేరి లియోపాల్డువిల్లికి వెళ్ళాలనీ, లేకపోతే ప్రమాద పరిస్థితులు ఏర్పడగలవనీ కటాంగా అధ్యక్షుడు షోంబేకి సమితి ఇచ్చిన శ్రీముఖాన్ని షోంబే తిరస్కరించారు. ఈ విషయాన్ని షోంబే నేడు విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

కాంగో జాతీయ పార్లమెంటు, సమావేశానికి 4 గురు కటాంగా ప్రతినిధులను పంపించారు వీరిస్వేచ్ఛకు సమితి హామీ ఇవ్వలేదనీ షోంబే అన్నారు.

శుక్రవారంనాడు అనగా సెప్టెంబరు 8 న ఇదరు ప్రతినిధులు లియోపాల్డువిల్లికి విమానంలో వెళ్ళారు. మిగిలిన ఇదరు ఎక్కడ ఉన్నది తెలియదు బహుశా వీరు లియోపాల్డువిల్లిలోనే దాగుకొని ఉండవచ్చు.

ఇవాళ ఉదయం జరిగిన మంత్రిమండలి సమావేశంలో, కటాంగా ప్రభుత్వం అడొలా ప్రభుత్వంతో సంప్రదించడానికి సిదంగా ఉన్నదనీ, అయితే లియోపాల్డువిల్లికి తప్ప మరెక్కడికైనా తమ ప్రతినిధులను పంపడానికి సిదంగా ఉన్నదనీ నిరయించినట్లు షోంబే విలేకరులతో అన్నారు. ఉత్తర కటాంగాలోని జామిజాను కూడా అయన వ్యక్తావించారు.

లియోపాల్డువిల్లిలోని సమితి పార్లమెంట్సరీ ప్రతినిధుల పట్ల కటాంగా ప్రభుత్వం సమితికి తీవ్ర అభిమానం తెలియనిపించిందని అయన అన్నారు.

48 గంటల్లో యూరపియన్ అధికార్లంతా బాలీబేసి వెళ్ళిపోవాలని సమితి ప్రతినిధి ఓబ్రియాన్ తనకొక లేఖ వ్రాసినట్లు, అది ఇవాళ ఉదయం తన కందినట్లు, షోంబే అన్నారు

ఈ కోర్కెను తనుతిరస్కరిస్తున్నానన్నారు ఇలాంటి కోర్కె కోరేందుకు సమితికి హక్కు లేదన్నారు.

షోంబేకి ఎలాంటి శ్రీముఖాన్ని ఇవ్వలేదనీ లియోపాల్డువిల్లికి వెళ్ళి కేంద్రప్రభుత్వంతో సంప్రదించమని సూచించానని సమితి ప్రతినిధి ఓబ్రియాన్ విలేకరులతో అన్నారు

రాజధానిలో ఇవాళ పోలీసు రక్షణలు విస్తాంగా ఉన్నాయి.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, సెప్టెంబర్ 11	
ప్రారంభ ధర	34.64
ముగింపు ధర	34-

కాంగ్రెస్ అధ్యక్షుడు (శ్రీ) నీలం సంజీవరెడ్డి

బల్లారి, సెప్టెంబర్, 11

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి యీ నెల 13వ ఇక్కడికి వస్తారు వారు 3 రోజుల పాటు ఇక్కడ ఉంటారు. కాంగ్రెసు కార్యకర్తల సభలోను, విద్యార్థుల సభలోను, బహిరంగ సభల్లోను కూడా వారు ప్రసంగిస్తారు.

ఇక్కడి నుంచి భాండ్యా వెళ్తారు. అక్కడ పౌరసన్మానం జరుగుతుంది

యాత్రికులను లెక్కించే యంత్రం

తిరుమలై కొండలమీద ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

తిరుపతి సెప్టెంబరు 11

తిరుమలైకొండలకు కాలి నడకన వెళే యాత్రికుల సంఖ్య లెక్కించేందుకు ఒక విద్యుత్ సాధనాన్ని ఏర్పాటు చేస్తున్నారు సమాచారశాఖ వారి ఆధ్వర్యంలో ఈపని జరుగుతున్నది.

అలిపిరి వద్ద యంత్రాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ సందర్భంలో అసిస్టెంటు రేడియో ఇంజనీరు శ్రీ జి. వి. శర్మ, చిత్తూరు జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీ యస్ దొరస్వామి, ప్రాంతీయ యాత్రిక సమాచార శాఖాధికారి శ్రీ పి. ఎస్. వెంకట్రావ్ దేవస్థానం అధికార్లతో సంప్రదిస్తున్నారు.

ఆకస్మికంగా గంగ ఆగ్రహావేశం

800 గ్రామాల ముంపు

పాట్నా, సెప్టెంబరు 11

గంగానది ఆకస్మికంగా పొంగిన కారణంగా షాహాబాద్ పాట్నా, మెంగ్యార్ జిల్లాలలో 800 గ్రామాలు మళ్ళీ జలమయమయాయి.

కామల్‌వారీ పరివరాలలో పాట్నా అగ్రా రోడ్డు మూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది.

పాట్నా ఆకాశవాణి కార్యాలయం చుట్టూ వరదనీరు ప్రవహిస్తున్నది.

నర్మదా పొంగు

ఇండోర్, సెప్టెంబరు 11

నర్మదానది ఈ రోజున అంతగా పెరగకపోయినా నీటి మట్టం యధాతథంగానే ఉన్నదనీ, వంతెనలు మామూలుగా నీటిలో మునిగి ఉన్నాయనీ తెలుస్తున్నది.

ఈ నదీ పరీవాహక ప్రాంతాలలో స్వల్ప రక్షణకు అవసర చర్యలు తీసుకో బడుతాయి.

బోర్డవటబావు పల్లవ ప్రాంతాలలో వరదనీరు ప్రవహిస్తున్నది.

తపతీ యధాతథం

సూరత్, సెప్టెంబర్ 11

తపతినది యధాతథంగా పెరుగుతూ ఉన్నట్లు అధికార ప్రకటన వెలువడింది 92 అడుగులకు దిగలేదు

జరిగిన 24 గంటలలో 16 అడుగుల నీరు పెరగడంతో ఇరువంకల గ్రామ నగరాల మధ్య సంబంధాలు వదలి పోయాయి

గుజరాత్ విద్యా, వ్యవసాయ మంత్రులు నగరానికి వచ్చి వరద ప్రాంతాలు పర్యటించారు.

కాశీవీధులలో వరదనీరు

వారణాసి, సెప్టెంబరు 11

గంగానది ఇక్కడ ఇప్పటికీ ప్రమాద సూచిక నీడకుగులైన ఉన్నది

నగరంలోని పల్లపు ప్రాంతాలకి చొచ్చుకొని వచ్చిన వరదనీరు ఇప్పుడిప్పుడే తగ్గు ముఖం పడుతున్నటు అధికారులు ప్రకటించారు

తాజావార్తలు

అక్యరాజ్యసమితి, సెప్టెంబరు 11

సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామరలు రేపు కాంగోకు వెళనున్నటు ప్రకటించారు. కాంగోకు సమితిచేయగల సహాయంపై ఆయన చర్చిస్తారు

కాంగో ప్రధాని శ్రీ అడొలా కొర్కెపై శ్రీ హామర్షోల్డు ఎత్తుతున్నారు గిజింగాతో సహా కాంగో ప్రభుత్వంలోని సభ్యులందరూ హామర్షోల్డు ను కాంగోకు ఆహ్వానించారు

సోషలిజాన్ని నెలకొల్పకపోతే అరాజకం తప్పదు

రక్షణ మంత్రి శ్రీ వి. కె. మీనన్ హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 11

దేశంలో సోషలిజాన్ని నెలకొల్ప లేకపోతే నియంతృత్వమో లేక అరాజకమో తప్పదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. మీనన్ నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల, సానుభూతిపరుల సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

నభకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు అధ్యక్షత వహించారు,

సోషలిజంలో వింతలేదు మనం బ్రతికి వర్తిల్లాలంటే సోషలిజం అవసరం లేకపోతే మన సాంఘిక రాజకీయ విధానంపై దాని ప్రభావం పడుతుంది అని అయన అన్నారు.

దేశం సంపూర్ణ స్వతంత్రం పొందింది. పరిపూర్ణ రాజకీయ విప్లవం జరిగింది ప్రజా స్వామ్య సోషలిజాన్ని నెలకొల్పటానికి దేశం సిద్ధమయింది, రాజ్యాంగాన్ని తయారు చేసినప్పుడు శ్రీ పుచుమల మత్స్యకాని అక్షరాన్యులు నిరక్షరాన్యుల మధ్యకాని, స్పృశ్యులు అస్పృశ్యుల పద్ధతి విచక్షణ చూపలేదు అని శ్రీ మీనన్ అన్నారు

రాజకీయవిప్లవంవల్ల ఆర్థికదాహం ఎక్కువైందనీ అయితే అరిక పారిశ్రామిక విప్లవం జరగలేదనీ అన్నారు గాంధి నాయకత్వ ఫలితంగా దేశ భవిష్యత్తంతా తమచేతుల్లోనే ఉందని ప్రజలు గుర్తించారు

నేటి సాంఘిక విధానాన్ని మార్కపోతే దేశంలో అరాజకమో లేక హిట్లరు నిరంకుశం వంటి నిరంకుశత్వమో తప్పదు అని శ్రీ మీనన్ హెచ్చరించారు.

1935 లో జర్మనీలో ఎలాంటి పరిస్థితులున్నాయో నేడు దేశంలో అలాంటి పరిస్థితి ఉందన్నారు.

సహకార సేద్యం

సహకార సేద్యాన్ని ప్రస్తావించి అస్తిపాస్తులను అపహరించేందుకు ఇది ఉద్దేశించబడిందని భావించటం తప్పన్నారు

పత్రికల మీద శ్రీ మీనన్ ప్రసంగంలో కొంత దాడిచేశారు. పత్రికా రచయితలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ రమ రామయ్య కూడా ప్రసంగించారు,

మరో 171 బుద్ధ ముద్రగల సువర్ణ నాణెములు

పోలీసుల వశం

నరంగల్లు సెప్టెంబరు 11

బుద్ధుని ముద్రతో ఉన్నమరో 171 మనవ నాణెములను కటాక్షపురం పోలీసులు స్వాధీనం చేసుకొన్నారని అధికార ప్రకటన

దీక్షా విరమణ అసంభవం

తారాసింగ్ ప్రకటన

అమృతసర్ సెప్టెంబరు 11

సూత్రప్రాయంగానైనా తనకోర్కె తీరితేకాని దీక్షా విరమణ జరపబోనని మాస్టర్ తారాసింగ్ నేడు పునరుద్ఘాటించారు

తను దీక్ష విరమిస్తే శిక్కుజాతి గౌరవాన్ని మంటగలిపినటే అవుతుందనీ. అది ఎన్నటికి దుర్గున పడిపోదనీ దీక్షా గృహంనుంచి శిక్కులకు పంపిన సందేశంలో పేర్కొన్నారు

"నేను అఖిల మించిన దినికోసం సంహంలాగా నన్ను చనిపోనివ్వండ"ని తన మిత్రులను కోరారు

అయితే మైనా బ్రతుకుకంటే గౌరవనీయమైన మృత్యువుకే తాను వాంఛిస్తానని మాస్టర్ తారాసింగ్ స్వతంత్రపార్టి నాయకుడు శ్రీ మఠర్జికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

పంజాబీసుబా సమస్య

కేంద్రప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పులేని అభిజ్ఞవర్గాల వార్త

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

పంజాబీసుబా సమస్యపై కేంద్ర ప్రభుత్వం వైఖరిలో ఎలాంటి మార్పులేదని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వానికి, పంజాబు ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ, పార్లమెంటులో నెహ్రూ చేసిన ప్రకటనే ఆఖరి మాట అని యీ వర్గాలలో అన్నారు.

తాష్కెంట్ నుంచి ఇవాళ ఇక్కడికి తిరిగి వచ్చిన వర్గాలని, నేటి సాయంకాలం హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితోను పంజాబు గవర్నరుతోను సంప్రతించారు బొంబాయినుంచి వండిమార్ వెళ్ళుతూ గవర్నరు శ్రీ గాడ్గిల్ ఇక్కడికివచ్చారు. పంజాబీ సుబాకు సంబంధించిన అన్ని అంశాలపై కులంకషంగా వీరు ఒక అర్ధగంట చర్చించారు

పంజాబీసుబా నిరాకరణ సిక్కుల పట్ల విచక్షణ చూపటమే అవుతుందన్న వాదనను కేంద్ర ప్రభుత్వం అంగీకరించదని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది

అన్ని విషయాలు కులంకషంగా చర్చించిన పిమ్మటనే పంజాబీ సుబాను ప్రభుత్వం నిరాకరించిందనీ అందువలన యీ విషయంలో మరి పరిశీలనకు గాని, లేక ఒక ఉన్నతస్థాయి పరిశీలనకు యీ విషయాన్ని పంపటానికిగాని ప్రభుత్వం సిద్ధంగా లేదని ఇక్కడ అన్నారు

అయితే సిక్కుల కక్షలను విచారించటానికి నెహ్రూ ఇచ్చిన హామీని మాత్రం పాటిస్తారు అలాగే ప్రాంతీయ సంఘం అధికారాలను విస్తృతం చేయటానికికూడా అంగీకరిస్తారు ఈ అంశాలపై నిర్మాణాత్మక సూచనలు చేసే ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని యీ వర్గాలలో అన్నారు

తారాసింగ్ నిరాహార దీక్ష

తారాసింగ్ నిరాహార దీక్షపై కొంత ఆందోళన చెందుతున్నా ఇది స్వరదేవాలయంలో కొందరు అకాలీ నాయకుల వలపాపై జరుగుతున్నది కాబట్టి ఈ విషయంలో చేయకలిగిందేమీ లేదంటున్నారు అందువల్ల ఏ ప్రమాదం జరిగినా దానికంతటికీ అకాలీ దళానిదే బాధ్యత వహించవలసివస్తుంది.

పంజాబీ సుబా సమస్యపై గాడిల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రుల మధ్య జరిగిన సంప్రతింపులు ఫలవంతమైనట్లు ఇవాళ ఏ ఇతర సమావేశం జరగలేదు

బహుశా రేపు పాటియాలా మహారాజా మోలివరసింగ్ నెహ్రూను కలుసుకోవచ్చు. ప్రభుత్వ వైఖరిలో మార్పులేని దృష్ట్యా వీరు తీసుకోదలచిన చర్యలేమిటో తెలియటం లేదు.

వేయిమంది పైగా అరెస్టు

వండిమార్, సెప్టెంబరు 11

పంజాబీ సుబా ఆందోళన ప్రారంభమైనప్పటి నుంచీ 438 మంది అకాలీలు, 427 మంది కమ్యూనిస్టులు అరెస్టు అయ్యారని ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడు పత్రికా విలేకరులతో అన్నారు. నిరుటికి దుర్గతకారణంగా 155 మంది, దుష్ప్రచారాలు చేసిన కారణంగా మరొక 6 గురు కూడా అరెస్టయ్యారట

చీనాబ్ నదిలో పడవ ప్రమాదం

16 మంది మరణం

కరాచీ సెప్టెంబరు 11

మొన్న శనివారంనాడు చీనాబ్ నదిలో పడవమీద ప్రయాణం చేస్తున్న 60 మందిలో 16 గురు భీతితో నదిలోపడి మునిగిపోయినటు తెలుస్తున్నది

ఇప్పటికి రెండు శవాలు దొరికినట్లు మిగిలిన వారికోసం గాలిస్తున్నటు తెలుపుతున్నారు.

దీక్షావిరమణ చేయాలని తారాసింగ్‌కు కైరాన్ విజ్ఞప్తి

కమ్యూనిస్టులపై ముఖ్యమంత్రి నిశితవిమర్శ

చండిమార్, సెప్టెంబర్, 11

సిక్కుల కక్షలపై విచారణ జరపటానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలనే అకాలీల కోరికలను తాము బలపరుస్తామని పేర్కొంటూ విద్రోహ శక్తుల చేతులలో కీలుబొమ్మ కాకుండా దీక్షా విరమణ చేయవలసిందిగా మాస్టర్ తారాసింగ్‌కు పంజాబు ముఖ్య మంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ పత్రికా విలేకరుల గోష్ఠిలో నేడు విజ్ఞప్తి చేశారు

పంజాబీ సుబాపై లోక్‌సభలో ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయాలతో తాను పరిగా ఏకీభవిస్తానన్నారు

కమ్యూనిస్టుల జాతీయ వ్యతిరేక సిద్ధాంతాలను విమర్శిస్తూ ప్రజాసేవ తలంపుతో ఉద్భవించిన సంస్థలను అణగద్రొక్కటానికి వారు ఎప్పుడూ కృషి చేస్తారని అల్లరు రేకెత్తించడమే వారి సిద్ధాంతమనీ అవసరమైన సమయాలో నిరసనలు చేయటంలో వారికి వ్రతిభ ఉందనీ శ్రీ కైరాన్ అన్నారు

ఆచార్యరంగా తెనాలి ప్రయాణం

హైదరాబాదు సెప్టెంబరు 11

స్వతంత్రపార్టి అధ్యక్షుడు ఆచార్య రంగా నిన్న తెనాలి వెళ్ళారు.

వీరు ఇక్కడ ఉన్న రెండురోజులూ తెలంగాణా పాంతంలో తమ పార్టి అభ్యర్థులను నిర్ణయించటంలో నిమగ్నులయ్యారు.

WORNOUT TYRES ?
SAVE MONEY
SAVE THE TYRE
RETREAD YOUR TYRES
Car and Truck Owners
The 'Elephant' Way
Get More Tyre Mileage
Safer and Economical.
DECCAN TYRE RETREADING COMPANY
P. B. No. 123, RANIGUNJ
SECUNDERABAD-3.
Phone: Office 72677—72733
Factory. 74196

పంచాంగం

మంగళవారం

12 సెప్టెంబరు, 1961

శ్రీ ప్లవ సంవత్సర భాద్రపద శుద్ధ విదియ వగలు 12-19 వరకు. హస్త సాయంత్రం 6-57 వరకు. వర్జ్యం రాత్రి 8-35 మొదలు 9-19 వరకు. తదియ తిథి. ఉత్తర కార్తె తెల్లవారు జామున 6-1 మొదలు.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు నిలకడ, వ్రత్తి నూలు మంది నూనె దినుసులు మంది. పొగాకు తేజి, ధాన్యాలు అపరాలు తేజిలో నిలకడ.

రైతులకు :- కలువతీయుటకు, చెట్లు నాటుటకు, ధాన్యాలు నిలువ చేయుటకు, ఎరువులు తోలుటకు, పశువృద్ధికి మంచిది.

మంచిచెడ్డలు :- ప్రయాణాలకు, యంత్రములు అమ్ముట, కొనుటకు, వృత్తి వ్యాపారవృద్ధికి. స్థిరాస్తి పరిష్కారాలకు, వ్యవహార పరిష్కారాలకు మంచిది. డబ్బు లావాదేవీలకు వ్రతికూలం, ఖర్చులు పెరుగును.

అదృష్ట సంఖ్యలు :- 7.3.9

ఆంధ్ర భూమి

మంగళవారం 12 సెప్టెంబరు, 1961

చాలని నిధులు

తగినంత డబ్బు చేతులో లేదనే కారణంతో క్షయ, మశూచిలాంటి మహమ్మారి వ్యాధులను జయవ్రదంగా నివారించ లేకపోవటం అత్యంత శోచనీయం.

జులైనెలలో మశూచివ్యాధి తీవ్రతకు సంబంధించిన సమీక్ష చూస్తే యీ వ్యాధి నివారణకు సమగ్ర కృషి యెంతో అవసరమనిపిస్తుంది. అంటువ్యాధుల విషయమై మన ప్రజలలోవున్న మూఢ విశ్వాసాలు, అభిప్రాయాలు పారద్రోలి, ఈ వ్యాధుల నివారణకు కృషి తీవ్రంగా జరగవలసి వున్నది. ఈ వ్యాధులు సోకటం, వ్యాపించ నివారణ కావాలంటే శుద్ధి చేయబడిన మంచి నీరు గ్రామాలలోను బస్తీలలోనూ ప్రజలందరికి అందజేయాలి. అనారోగ్య పరిస్థితులనుండి బయటపడి ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు తగిన ప్రోత్సాహం యివ్వాలి అప్పటికీ గూడా ప్రజారోగ్యశాసనాలు లోపభూయిష్ఠంగా వుండుచో ఆశించిన సత్ఫలితాలు పొందలేము.

ప్రజారోగ్యం విషయమై జరిగే సమావేశాలు, సమ్మేళనలు ప్రభుత్వ రికార్డులకు సంబంధించినంత వరకు మంచిదే. ఈ సమావేశాలు, సమ్మేళనలు, గోష్ఠులవల్ల ప్రజలకు ప్రత్యక్షంగా ఒరిగేదేమీ లేదు.

ప్రజా సంక్షేమ పథకాలకు కొన్నివందల కోట్లు ఖర్చుచేయడానికి భారత దేశం కృత నిశ్చయమైంది. ఉక్కు కర్మాగారాలు, ప్రాజెక్టులు, ఆనకట్టలు, యెరువుల కర్మాగారాలు రైలు ఇంజన్లు, వాగన్లు నిర్మించేందుకు దీక్షతో ఒకవంక పూనుకుంటేన్నే, ప్రజల దారిద్ర్యము, ఈతి రోగాలు పోదోలే పథకాలకు మాత్రం డబ్బు లేదనుకోవటం జరుగుతూన్నది. దేశమంతటా "ఆరోగ్య వారోత్సవాలు" జరిపినంత మాత్రానే ప్రజలు ఆరోగ్య జీవనం గడుపుతున్నారని గాని, వారి గ్రామాలు, పేటలు, ఇండ్లు ఆరోగ్య నిలయాలవుతున్నాయనిగాని ఆరోగ్యశాఖామంత్రి నమ్మకంగా చెప్పగలరా?

క్షయవ్యాధి నివారణకు వైద్యశాలలలో పడకలు లేవనే కారణంతో ఇంటి వద్దనేవుంటూ ఆసుపత్రులకు వెళ్ళి వస్తూ చికిత్స పొందే విధానాన్ని ప్రవేశపెట్టారు. వైద్యాలయంలో ప్రవేశం కోరే రోగులకు, వ్యాధి బాగా ముదరలేదనో లేదా బాగా ముదిరిపోయిందనో వంకచెబుతూ రోగులకు ప్రవేశం యివ్వక వ్యాధి వ్యాపించడానికి దారి తీస్తున్నారు. ఇంటివద్దనే ఉండి, క్షయవ్యాధికి అసుపత్రులకు వెళ్ళి మందు తీసుకొనే రోగులవల్ల ఆ వ్యాధి కుటుంబంలోని ఇతరులకు సోకే ప్రమాదం కూడా లేకపోలేదు.

అఖిలభారత స్థాయిలో వైద్య, ఆరోగ్యశాఖ ఒకటి రెండు నెలల్లో యేర్పడనున్నదనీ, దాంతో రాష్ట్రాలకు దేశమంతటా ఒకేవిధమైన వైద్య, ఆరోగ్య సహాయము పటిష్ఠమైన సేవ లభించగలదనే ఆశాభావాన్ని కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కర్మార్కర్ వెలడించారు. ఇపుడు అలాంటి పటిష్ఠమైన సహాయం లభించటం లేదనే వారి అభిప్రాయమా? ప్రజారోగ్య సంరక్షణకు, మలేరియా, మశూచిలాంటి అంటువ్యాధుల నివారణకు వివిధ రాష్ట్రాలలో వివిధ మారాలు పద్ధతులు వైద్య సహాయం జరుగుతున్నదా? బోద వ్యాధి లాంటి మరికొన్ని వ్యాధులు గురించి మంత్రి శ్రీ కర్మార్కర్ గావించిన ప్రకటనలు సంతృప్తికరంగా లేవు. వ్యాధి సోకకుండానే నివారించడానికి వీలైన జబ్బులను పటిష్ఠంగా నివారించలేకపోతే ప్రయోజనమేమి?

అంటువ్యాధుల నివారణకు, రోగ నిదానానికి మన శక్తిసంతటిని వినియోగించి కృషి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గావించిన సూచనకు నిధులు లేవనే మాటకు పొంకం యెక్కడ?

రాష్ట్రాలకు, కేంద్రానికి గూడా తృతీయ పంచవర్షాళికా కాలంలో ఆరోగ్య పథకాలకు తగినంత డబ్బులేనంతకాలం అసుపత్రుల స్థాయిని పెంచటం, పడకల సంఖ్య పెంచటంవల్ల మాత్రమే సత్ఫ్రయోజనం చేకూరుతుందని యెవరైనా చెప్పగలరా?

వైద్య విద్యాలయాల సంఖ్యను పెంచకుండా ఉన్న డబ్బును గ్రామాలు, బస్తీల ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరిచేందుకు, శుద్ధి చేసిన మంచినీరు సరఫరా చేసే పథకాలకు ప్రాధాన్యతయిచ్చి ఆరోగ్యజీవనం గడపడానికి మానవసాధ్యమైన పరిస్థితులు సహాయం కలుగజేయమనుకుంటే నష్టమేమి?

అమెరికన్‌లచే మద్రాసులో ఉన్నత విద్యాభ్యాసం

మద్రాసు, సెప్టెంబరు 9

ఫుల్‌బ్రైట్ స్కాలర్‌షిప్‌తో ముగ్గురు అమెరికన్ కాలేజి విద్యార్థులు మద్రాసులో వివిధ రంగాల్లో ఒక ఏడాదిపాటు ఉన్నతవిద్య నభ్యసించబోతున్నారు. వారు రాజకీయ శాస్త్ర విద్యార్థి బార్బరా స్పెన్సర్ చిత్రకళాకారుడు హెర్బర్ట్ గస్నర్ సంగీత జార్జియా కమ్మన్.

స్పెన్సర్ మద్రాసు విశ్వవిద్యాలయ రాజకీయ శాస్త్ర విభాగంలో పనిచేస్తారు.

మిస్ కమ్మన్ కళాక్షేత్రంలో భరతనాట్యం అభ్యసిస్తుంది.

శ్రీ గస్నర్ మద్రాస్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌లో చిత్రలేఖనం అభ్యసిస్తారు.

దేవరకదిర పంచాయతీ సమితి అభివృద్ధి

శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షతన దేవరకద్రపంచాయతీ సమితి 1-11-1959 న నెలకొల్పటం జరిగింది. 37 మంది సభ్యులుగల ఈ సమితికి ఉపాధ్యక్షులు శ్రీ యస్. యస్ నరసింహారెడ్డి.

అత్మకూర్ ప్రధాన కేంద్రంగా మొదట్లో జాతీయ విస్తరణ స్థాయి బ్లాక్‌గా నెలకొల్పటం జరిగింది కాలక్రమేణా పదవ శ్రేణి బ్లాక్‌గా రూపొందించటం జరిగింది.

ఈ బ్లాకులో 53 గ్రామాలున్నాయి. 10132 కుటుంబాలతో మొత్తం 50663 జనసంఖ్యగల బ్లాక్ యిది.

190.35 చదరపుమైళ్ళ వైశాల్యంగల ఈ బ్లాక్‌లో 195 పేలయకరాలు సాగవుతున్న మాగాణిభూమివున్నది. మిగిలిన భూమిలో మెటవంటలు పండించటం జరుగుతుంది. ఎరి, జొన్న, వేరుసెనగ యిచ్చటి ముఖ్యమైన పంటలు. కొయిలకొండ నిటి భవరుల ప్రాజెక్టు ఆయకట్టుక్రింద ఈ బ్లాక్‌లో దాదాపు 15 గ్రామాలకు చెందిన 12 వేల ఎకరాల సాగుకు ప్రయోజనకారిగా వున్నది.

బ్లాక్‌లోని 18 గ్రామాలకు విద్యుత్ సౌకర్యాలు వున్నాయి. వ్యాపసాయిక అవసరాలకుగూడా విద్యుత్ సరఫరా చేయటం జరుగుతున్నది. 1956లో బ్లాక్ విధానాన్ని అనుసరించటం మొదలవటంతో వివిధ సాంఘిక పురోభివృద్ధిపథకాలూ, కార్యక్రమాలు అమలుచేయటం జరిగింది. వాటి వివరాలు దిగువ పొందుపరచటం జరిగింది.

వ్యవసాయం:- గ్రామస్థులకు వ్యవసాయం ముఖ్యాధారమైన కారణంగా ఆహారధాన్యాల అధికోత్పత్తికి యితోధిక పథకాలను అమలు చేయటం జరిగింది.

మేలిరకం విత్తనాలనుఎరువులకు సరఫరా చేయటం ఈ సందర్భంలో చేస్తున్న ఉత్తమమైన కార్యక్రమం.

అధునాతన వ్యావసాయిక పరికరాలను క్రొత్తరకం సాగుచేసే విధానాలనూ ప్రదర్శించటం. జపాన్ పరిసాగు పద్ధతిని అందరికి తెలియజేయటం వగైరా కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయటం జరుగుతున్నవి.

రు. 10 వేలు వెచ్చించి విత్తనాల నిలువపుంచే గిడ్డంగి నిర్మించటం జరిగింది. మేలిరకం విత్తనాల కొనుగోలుకై రైతులకు రుణాలిస్తున్నారు. వులు ముందుగా రైతులకు అందజేస్తున్నారు.

రు. 180 వేలు రైతులకు తక్కావీ రుణాలివ్వటానికై మంజూరయింది ఈ ధనంతో 92 క్రొత్తబావులను త్రవ్వించటం, 109 పాతబావులను మరమ్మత్తులు చేయటం 5 ఆయిల్ ఇంజన్లను 24 మోటారు పంప్‌సెట్లను కొనుగోలు చేయటం జరిగింది.

పశుగణాభివృద్ధి:బలిష్ఠమైన ఎడులను సప్లయి చేసి పశుగణాభివృద్ధికి దోహదం చేయటం జరిగింది గొఱ్ఱెలు, మేకలు, పశు సంపద రోగాలకు గురికాకుండా వైద్య సౌకర్యాలు కల్పించటం జరిగింది.

ఆరోగ్యం గ్రామపారిశుద్ధ్యం పేరూరులో ప్రాథమిక వైద్య చికిత్సా కేంద్రం నెలకొల్పబడింది. వైద్యాలయ భవన నిర్మాణంపూర్తిఅయింది. సిబ్బంది వాడ నిర్మాణం జరుగుతున్నది.

98 మంచినీటి బావులను క్రొత్తగా త్రవ్వించటం జరిగింది 93 బావులకు మరమ్మతులు చేశారు. ఏలుగ్రామాల్లో మురుగునీటి పారుదల సౌకర్యాలు కలించటం జరిగింది.

ఉయ్యూరుకు పాలీటెక్నిక్

విజయవాడ, సెప్టెంబరు 10

ఉయ్యూరులో పాలిటెక్నిక్ కళాశాల స్థాపన విషయమై జిల్లా పరిషత్ నియోగించిన ఉపసంఘం నేడు కళాశాల ప్రాంతానికి వచ్చి అక్కడి భవనాలనూ సలాన్ని పరిశీలించారు.

ఈ ఉపసంఘానికి పరిషత్ అధ్యక్షులే నాయకులు అయిన ఈ సంస్థ కోసం కొన్ని భవనాలనూ భూములనూ ఇచ్చారు విటిని పరిశీలించిన అనంతరం అక్కడి ప్రజల ముదిశించి వీరాశాలకోసం విజ్ఞప్తులు చేశారు ఉయ్యూరు పంచదార కులు వారిని మూడు సంవత్సరాలపాటు వీరాశాల లివ్వవలసిందని కూడా వీరు కోరారు.

బి. వి. ఆర్ మాధ్యమిక పాఠశాల, "పేరెంట్ సంఘం" ఏర్పాటు

పొన్నూరు, సెప్టెంబరు 11

స్థానిక బి. వి. ఆర్ జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్‌ను ఏర్పరచాలని కృష్ణాజిలా విద్యా శాఖాధికారి ఆదేశించారు అందు నిమిత్తం ఈ నెల 6న సమావేశం జరిగింది శ్రీ బి. గుర్నాథరెడ్డి అధ్యక్షులుగానూ శ్రీ బి వెంకటేశ్వర రెడ్డి కార్యదర్శిగానూ ఎన్నికయ్యారు (స్వ. వి.)

జనవాణి

బిల్లు కలెక్టర్ల ఇబ్బందులు

అర్యా!

ఆంధ్ర ప్రభుత్వం నాన్‌గజిటెడ్ ఉద్యోగస్థుల కొత్త స్కేళ్ళను అమలు పరచి మూడేండ్లగుచున్నది (జి. ఓ. నెం. యం. యస్ 73 ఆరోగ్య శాఖ 9.1.1959 నిర్ణయించి 1.11.1958 నుండి పాత బకాయిలతో సహా అన్ని తరగతుల ఉద్యోగులకు వర్తించునట్లు అందుకు వారు అర్హులని ప్రభుత్వం ఉత్తర్వు లివ్వనది) కానీ యింతవరకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లు కలెక్టరకు విడుదలయిన కొత్త స్కేళ్ళ ప్రకారం బకాయిలతో సహా యివ్వక పోవడం విచారకరమైన విషయం ఈ విషయమై రాయలసీమ బిల్లు కలెక్టర్ల సంఘం వారు ప్రభుత్వానికి తమకు కలిగిన అన్యాయాను గురించి నిరసికల ద్వారా విన్నవించడం జరిగినది. అందుపై ప్రభుత్వం 4.5.61 తేదీన ఒక సమాధానం పంపుతు గవర్నమెంటు ఉత్తర్వు నెం 2020 తేదీ 18.8.60 నుండి బిల్లు కలెక్టరకు క్రొత్తగా స్కేళ్ళను నిర్ణయించి పంపారని తెలిపారు ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకొనడం బిల్లు కలెక్టరకు తీరని నష్టం కలిగించినది. బిల్లు కలెక్టరకు ఆందోళన కలుగుతున్నదిగూడ అంతియేగాకుండా ప్రభుత్వం బిల్లు కలెక్టరకు యిచ్చిన ఉత్తర్వు ప్రకారం జీతం 41 రూ. కలసి 30 కరువు బత్తెం యిచ్చునట్లున్నది అయితే రాష్ట్ర ప్రభుత్వం క్రొత్తగా నియమించిన బిల్లు కలెక్టర్లకు (18.8.60 తేదిపై బడి) జీతం 41 తో 27 రూ॥ కరువు బత్తెం కలిసియిస్తున్నారు. దీనివలన వలకు ప్రతి బిల్లు కలెక్టరుకు 8 రూ॥ నష్టం కలుగుచున్నది

రాష్ట్ర విద్యుచ్ఛక్తి సిబ్బంది కోర్కెలపై ప్రభుత్వం 1.8.58 నుండి హనుమంతరావు కమిటి శిఫార్సుల ప్రకారం యిచ్చియున్నది క్రొత్త స్కేళ్ళ జీతములు క్రొత్త స్కేళ్ళు అమలు చేసినప్పటినుండి విద్యుచ్ఛక్తి సిబ్బందిని గూడా కలిపారు.

కాబట్టి ఆంధ్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి బిల్లు కలెక్టర్లకు క్రొత్త స్కేళ్ళ నమలు పరచుటలో జాప్యాన్ని వెంటనే గుర్తించి. యిక మీదటనైనా అమలు పరచునట్లు 18.8.60 తే నుండి నియమించిన బిల్లు కలెక్టరకు చేసిన విరుద్ధమైన స్కేళ్ళను సవరించి సహాన్ని పూరించి శ్రద్ధ తీసుకొనవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

తిరుపతి సి వి సిద్ధయ్యమూర్తి
చిత్తూరుజిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి

కృష్ణా గోదావరినదీ గర్భాల పూడిక తీయించాలి

అర్యా,

వర్షాకాలం వచ్చిందంటే ఆంధ్ర భూమిలో అందులో కృష్ణా గోదావరి జిల్లాలలో ఆందోళన ఎక్కువ. ఇటు కృష్ణ పొంగినదని అటు గోదావరి పొంగినదని రాష్ట్రమంత్రివర్గం మొదలు పి డబ్ల్యు మేస్త్రీవరకు బ్రహ్మాండమైన ఆందోళన వాడావిడి యిటు పత్రికలవారికి కావలసినన్ని వారలు యిదీ పరిస్థితి వరాకాలం కాసాదాటి పోగానే అంతా చప్పున చల్లారిపోతుంది

వర్షాకాలంలో వాలుగు చినుకులు పడంతో ప్రారంభమైన యీ ఆందోళన వర్షాకాలం పోయిన తరువాత కొంచెం స్థిమితంగా కూర్చొని అటు మన మంత్రివర్యులు. యిటు పి. డబ్ల్యు అధికారులు అలోచిస్తే యింత గొడవ వుండదేమోనని హూహించవలసి వస్తోంది.

కృష్ణా గోదావరి నదులు విజయవాడ రాజమండ్రి పట్టణాల ప్రక్కగా ప్రవహిస్తూవున్నవి. ఏ వర్షమాదం వచ్చినా యిటు యీ రెండు నదులవల విజయవాడకు, రాజమండ్రికి వస్తుంది ఇదివరలో వచ్చింది కూడాను

కృష్ణా గోదావరి బ్రిడిలు కట్టనప్పుడు విజయవాడ రాజమండ్రి పటణాలవద నదీ గర్భాలు లోతుగా వుండేవని పెదలు చెప్పుచున్నారు ఈ రెండు బ్రిడిలు కట్టి కొన్ని దశాబ్దాలు దాటిపోయినవి. ప్రతియేటావరాళాలలో కృష్ణా, గోదావరులు లెక్కలేనంత వండ్రు మట్టిని నినుకవచ్చి వాటివాటి బ్రిడ్జీల క్రింద తీడిని పెటుచున్నవి కాలక్రమేణా యీ రెండు నదుల యొక్క గర్భాలు పూడిపోయినవి కృష్ణా గోదావరి నదుల బ్రిడిల క్రింద రెండు వైపులా కొన్ని స్తంభాల వరకు నదీ గర్భాలు పూర్తిగా మేట వేసినవి.

ఈ కారణంవల్ల వర్షాకాలం ఏ మాత్రం కొంచెం పెద్దగా ప్రవాహం వచ్చినా నదీ గర్భాలు నీటిని యిముడ్చుకోలేక పోతూవున్నవి, అందువల్ల ఆందోళనకరంగా వుంటూవుంది.

మన మంత్రివర్యులు, పి డబ్ల్యు డి. అధికారులు యీ విషయంలో కొంచెం శ్రద్ధవహించి యీ రెండు నదీ గర్భాలలో విజయవాడవద్ద, రాజమండ్రి వద పూడిక తీయించి పర్మాట్లు చేస్తే యీ రెండు పట్టణాలకు వాటాలు కలుగుతుంది. వర్షాకాలంలో మంత్రి వర్యులు, పి. డబ్ల్యు అధికారులు, ప్రజలు హడావిడి పడవలసి వుండదు

ప్రజోపయోగమైన, ప్రమాద నివారణ మార్గమైన యీ మనకార్యాన్ని సాధించేందుకు మన మంత్రివర్యులు పి డబ్ల్యు అధికారులు, ప్రజలు పూనుకుంటారని ఆశిస్తున్నాను.

జి కోటయ్య
చీరాల ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్

కొండాపురం ఉన్నత పాఠశాల

10వ తరగతి ప్రారంభం

కొండాపురం, సెప్టెంబరు 10

కొండాపురం గ్రామమున గల జిలాపరిషత్ ఉన్నతపాఠశాలయందు ఈ నెల 7 వ తేదీ సాయంత్రము శ్రీ అర్. నరసింహారెడ్డి (జిల్లా పరిషత్ అధ్యక్షులు) చే 10 వ తరగతి ప్రారంభం చేయబడినది. ఈసందర్భమున జరిగిన సమావేశమునకు శ్రీ బాగారెడ్డి, ఎం ఎల్. ఎ., (జహీరాబాదు) అధ్యక్షతవహించారు. ప్రధానోపాధ్యాయుని పాఠశాల నివేదికానంతరము శ్రీ పి. రాంచంద్రారెడ్డి (ఎటసీచెర్వు పంచాయతీసమితి అధ్యక్షులు) ప్రసంగిస్తూ ప్రతిపౌరుని కనీసావసరములు తీరునట్లు, ప్రభుత్వము, ప్రజలు పాటుపడాలనీ, తలిదండ్రులు తమపిల్లలను విద్యావంతులుగా చేయుటకు కృషిచేయాలనీ విజ్ఞప్తిచేశారు. జిల్లాపరిషత్ అధ్యక్షులు, శ్రీ బాగారెడ్డి, ఎం. ఎల్. ఏ. లు కూడా ప్రసంగించారు.

అమెరికన్ పాఠశాలల్లో జాతివిచక్షణ

విరమణ ప్రశాంతంగా జరుగుతున్నందుకు ప్రెసిడెంట్ కెన్నడీ హర్షం

వాషింగ్టన్, సెప్టెంబరు 10

అమెరికాలో దక్షిణాదిని పబ్లిక్ పాఠశాలల్లో జాతి విచక్షణ శాంతియుతంగా సమసి పోవటం, పట్టాల పట్ల అమెరికన్ ప్రజల విశ్వాసానికి తార్కాణమని ప్రెసిడెంట్ కెన్నెడి భావిస్తున్నారు

అమెరికన్ ఫెడరల్ కోర్టుల ఆజ్ఞానుసారంగా తమ పాఠశాలల్లో జాతివివక్షణకు తావివ్వటం లేదని ఈ రాష్ట్రం బాగా విస్తరిస్తున్నదని దక్షిణాది పట్టణాలు తెలిపిన మీదట గత బుధవారం ప్రెసిడెంటు ఇలా వ్యాఖ్యానించారు.

"గతవారం అట్లాంటాలో జాతి విచక్షణను విరమిస్తూ జరిగిన ప్రకటన అభివృద్ధికి దోహదంగా దక్షిణాదిని కొంత మంది పాంతాల్లోనూ, అనేక పాఠశాలల్లోను శాంతియుతంగా జాతి విచక్షణ సమసి పోవటం మనసమాజంలో నిగ్రోలపట్ల గతులను అమెరికా అభివృద్ధి చేస్తున్నదనటానికు క్రియాత్మక తార్కాణం ముఖ్యమైన విషయం ఏమిటంటే అభివృద్ధితోపాటు, చట్టాలు సంబంధనలు కట్టుదిట్టాలు. గౌరవమర్యాదలు కాపాడబడుతున్నవి.

"జాతి సంబంధాల్లో క్లిష్ట సమస్యను పరిష్కరించేటందుకు బాధ్యత వినిక పిచక్షణలు గల నాయకులు సమైక్య బుద్ధితో ఎలా ప్రవర్తించగలరో దీనికి (బిర్మింగ్‌హామ్) సిటిజన్సు కౌన్సిల్ నీగ్రో నాయకులతో అత్యంత సన్నిహితంగా పనిచేయటంలో నూ పంచుకగలిగింది. ప్రభుత్వ అధికారుల స్వేచ్ఛలను కాపాడుతూనే గల మనుషులకు అమెరికన్ ప్రజలకు ఎంతో గౌరవమని లిటిల్‌రాక్, డలాస్‌లలోనూ అర్కన్సాస్, టెక్సాస్, పారిజా, పరిసియా, నార్త్ కెరొలైనా, దవసిల్లోని ఇతర పట్టణాలు కూడా నిరూపించినవి"

"తమ పట్టణాలనూ, అమెరికానూ ప్రగతి మార్గంలో గమింపచేయగలిగినందులకు ఎంతో కృషి చేసిన ఈ నగరాలు రాష్ట్రాల అధికారులు. పిల్లల తల్లిదండ్రులు, పౌరులను అభినందిస్తున్నాను. అన్నిటికంటె ముఖ్యంగా పరస్పర ప్రేమ, సహృద్భావం, సత్ప్రవర్తనలకు ఉదయజాతుల బాలలనూ, అభినందిస్తున్నాను."

ఆంధ్ర సంస్కృతి సాహిత్యాల విశిష్టత

(౧)

ఇతరులకు అవగాహన అయ్యేట్లు చేయాలని కలకత్తా సభలో శ్రీ బూర్గుల సూచన

కలకత్తా, సెప్టెంబరు, 10

"మనసాహిత్య సంస్కృతుల విశిష్టతను అన్యులు అవగాహన చేసికొనేలా రాష్ట్రేతరాంధ్ర(లు. సాహిత్యప్రియులు పని చేయాలని" ప్రముఖ సాహితీవేత్త, ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు కలకత్తా ఆంధ్ర సాహిత్య పరిషత్తు ఈ నెల 2 న జరిపిన సన్మానసభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

స్థానిక నేషనల్ హైస్కూలు హాలులో నేడు జరిగిన ఈ సన్మాన సభకు పరిషత్తు అధ్యక్షులు ప్రొఫెసర్ యన్. ఎ. యాజులు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ముక్కామల వెంకటేశ్వరరావు గవర్నరు శ్రీ రామ కృష్ణారావు వారి సతీమణి శ్రీమతి అనంతలక్ష్మి రామకృష్ణారావు గార్లకు సభికులకు స్వాగతం పలుకుతూ ప్రసంగించిన పిమ్మట ముఖ్య అతిథులను పుష్పమాలాలంకృతులనుగావించారు శ్రీమతిడి మీనాక్షిగారి "జయజయప్రియభారతగీతాలాపంతో సభ ఆరంభమయింది

అధ్యక్షులు శ్రీ యాజులు ప్రసిద్ధ సాహితీవేత్తలు శ్రీ బూరుల వారిని పరిచయం చేశారు శ్రీ బూర్గుల రాజకీయ, సాంస్కృతిక రంగాలలో సవ్యసాచివంటి వారన్నారు. దేశస్వాతంత్ర్య పోరాటంలోను, విశాలాంధ్ర అవతరణలోను, హైదరాబాద్ విలీనికరణలోను శ్రీ బూరుల చరిత్రాత్మకము, చిరస్మరణీయమగు పాత్ర వహించినందుకు ఆంధ్రజాతి తోపాటు భారతీయులంతా ఆయనకు ఎంతో ఋణపడి ఉంటారు అన్నారు. పెక్కు భారతీయ భాషా సాహిత్యాలలోనూ పలు మధ్యప్రాచ్య భాషాసాహిత్యాలలో ఆయన నడించిన ప్రజ్ఞను, పలుకుబడికి జోహారులర్పించారు.

పరిషత్తు త్రియాదుల సమర్పించిన సన్మానపత్రాన్ని శ్రీ పుడిముక్కల లక్ష్మణరావు పఠించారు. సన్మానపత్రం గంధపు పేటికలో పెట్టి సమర్పించబడింది.

పరిషదుపాధ్యక్షులు శ్రీ బమ్మెన విశ్వనాథం తాము ఇతర భారతీయ భాషలలో నుండి వంగభాషలోని కనువదించి ప్రసూరించిన ప్రఖ్యాత గ్రంథాలను శ్రీ బూర్గుల రామకృష్ణారావు బహుమానించారు.

శ్రీ బూరుల తమకు జరిగినసన్మానానికి కృతజ్ఞతలెలుపుతూ ఇలా ప్రసంగించారు

"ఆంధ్రదేశంలో మహాతి సంస్కృతులలో వైరుధ్యం ఉన్నప్పటికీ మనలో లక్షణ అనాదినుండి చెక్కుచెదరలేదు వివిధ భాషా సాహిత్యాలను పంపొందించుటలో మన సంస్కృతులు మయి ఉన్నాయి అందుకై అవిరళకృషి చేస్తూవున్నాం ఈ ప్రాథమిక సూత్రాలకు ప్రాధాన్యత ఇవ్వటం కారణంగానే భాషా ప్రయుక్తి రాష్ట్రనిర్మాణానికి మన సంస్కృతులు సమ్యాం ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించాం మనం ఆశించిన దానికంటె ఎక్కువ తత్ఫలితాలను పొందినాం ఆంధ్రులకు సంతరించినంత సహకారం విషయంలో చాలా పులోవిధ్రోగ చరిస్తుంది

కాని, స్వరాష్ట్రాన్ని వదిలి బయటి ప్రపంచంలో అడుగు పెట్టగల ధైర్యం చాల మంది మన తెలుగువారిలో కొరవడి ఉంది. మన ప్రజలు ముఖ్యంగా ఈనాటి యువకులు. ఈ రకమైన సాహసాన్ని ప్రదర్శించగలగడం నేర్చుకోవాలి మన సాహిత్య, సంస్కృతుల విశిష్టతను అన్యులు అవగాహన చేసుకునేలా పనిచేయాలి ఇలాంటి విషయాల్లో ఆంధ్ర సాహిత్య పరిషత్తు వంటి సంస్థలు పరరాష్ట్రాల్లోను. పరదేశాల్లోను "ఏంబసీ"ల పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

అయితే, ఈ భాషా సాహిత్యాలను వికసింప జేసుకోవడంలో ఏ రాష్ట్రంలోని వారికైనా సంకుచిత దృక్పథం ఉండరాదు ఈ విషయాలపై పరిశ్రమిస్తున్నప్పుడు జాతీయ సమైక్యతను జాతీయ భద్రతను పరిరక్షించుకోవాలి.

"ఈ సందర్భంలో పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ బమ్మెన విశ్వనాథం కృషిని ప్రశంసించ వలసి ఉంది. వారు కేవలం వ్యక్తి మాత్రమేకాదు. ప్రఖ్యాత సాహిత్యవేత్త. అంతకంటె ఒక సంస్థ వంటివారు. ఇట్టి కృషి జాతీయ సమైక్యతకూ, భావ సమైక్యతకూ చాలా అవసరం. ఒక భాషలోని సాహిత్యాన్ని మరొక భాషలోనికి అనువదించటం ద్వారా ఒకర్ని మరొకరు అర్థం చేసుకోడానికి వీలవుతుంది ఈ విషయంలో హైదరాబాద్ ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆంధ్ర విశ్వసాహితీ సంస్థ, కేంద్రదసాహిత్య అకాడమీకూడ ఎంతో కృషి చేస్తున్నాయి ఇక్కడ ఆంధ్ర సాహిత్య పరిషత్తుకూడ ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టటం ప్రశంసనీయం.

విశ్వనాథంగారు తాము అనువదించిన గ్రంథాలను నాకు బహూకరించినందుకు వారికి నాకృతజ్ఞత తెలియజేస్తున్నాను ముందు ముందు మరింతగా కృషి చేస్తారని ఆశిస్తున్నాను. ఈ సందర్భంలో నారదనలు వారికి బహూకరిస్తానని తెలియజేయడానికి సంతోషంగా ఉంది. ఈ నాడు నన్ను పరిషత్తువారు ఇంతగా సత్కరించినందుకు పరిషత్తుకు, కార్యకర్తలకు, విశేషించి స్థానికాంధ్రులకు నాకృతజ్ఞత తెలియజేసుకుంటున్నాను.

అనంతరం శ్రీమతి అనంతలక్ష్మి జీవి మాట్లాడుతూ ఆంధ్రులు మన సభ్యతా సంస్కృతులను రక్షించుకుంటూ వాటిని వ్యాప్తిచేయాలన్నారు వాటిని విస్మరించి ప్రవర్తించటం జాతికి తీరని దోషం చేసినవాళ్ళమవుతామని, అందుచేత వాటిని జీవింపజేయాలని అన్నారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ రాని మాతల సత్యనారాయణ వందన సమర్పణ జేశారు. జనగణమనతో సభ జయప్రదంగా ముగిసింది.

అమెరికన్ పాఠశాలల్లో జాతివివక్షత

(పేజీ 1 తరువాయి)

ఆదేశాలు పాటించడానికి ఆ రాష్ట్రం సిద్ధమైనదని ఆ రాష్ట్ర గవర్నర్ ఎడ్వర్డ్ ఆల్సోబ్రూక్ ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పాఠశాలలు ఇప్పటికే మిసిసిపీ, అలబామా, ఫ్లోరిడా, టెక్సాస్, వర్జీనియా, నార్త్ కెరొలైనా, దవసిల్లోని ఇతర పట్టణాలు కూడా నిరూపించినవి"

"తమ పట్టణాలనూ, అమెరికానూ ప్రగతి మార్గంలో గమింపచేయగలిగినందులకు ఎంతో కృషి చేసిన ఈ నగరాలు రాష్ట్రాల అధికారులు. పిల్లల తల్లిదండ్రులు, పౌరులను అభినందిస్తున్నాను. అన్నిటికంటె ముఖ్యంగా పరస్పర ప్రేమ, సహృద్భావం, సత్ప్రవర్తనలకు ఉదయజాతుల బాలలనూ, అభినందిస్తున్నాను."

బొంబాయిలో గృహనిర్మాణ సామగ్రి ప్రదర్శనం

బొంబాయి సెప్టెంబర్ 11

అమెరికాలో గృహనిర్మాణానికి ఉపయోగించే వివిధరకాల వస్తువుల వ్యాపార ప్రదర్శనం ఒకదానిని బొంబాయిలో సెప్టెంబరు 18 నుంచి 22 వరకు జరుపుతున్నారు. గృహనిర్మాణం రోజురోజుకూ హెచ్చుతున్న ఈ రోజుల్లో ఇది అనుక్షణికరంగా ఉంటుంది.

బొంబాయిలో బెలార్డ్ పీర్‌వద్ద మోలిస్టేషన్ పాట్‌ఫారమ్ ఈ ప్రదర్శనం జరిగే చోటు అదివారంనహా అన్నిరోజుల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటలదాకా ఇది తెరచిఉంటుంది ఈ ప్రదర్శనం వర్గీకృతం "బ్యూకన్ హైట్స్" అనే నౌకలో ఉన్నది ఇన్సార్టిట్యూనిస్టీమ్‌షిప్ కంపెనీ వారు ఇట్లా వివిధ రకాల అమెరికన్ వస్తువుల ప్రదర్శనలను విదేశాలకు తెస్తుంటారు. యీ నౌకవారిదే.

ఈ ప్రదర్శనంలో సమూనాలు పోటోగ్రాఫులు, బొమ్మలు, బార్డులు, కేటలాగులు ఉన్నవి. అమెరికాలో గృహనిర్మాణానికి ఉపయోగించే ఇనుము, కలప, రంగులు, వార్నీషులు, ఏర్ కండిషనిం

భారత - సోవియట్ రకంగోధుమమొక్కలు

లెనిన్‌గ్రాడ్, సెప్టెంబరు 11

సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు త్వరలో వంటకు వచ్చి, మొక్కవరాలుబడివి యివ్వగల రకం భారతీయ గోధుమ విత్తనాలను బీడు భూముల్లో నాటి ఫలితాలను పరిశీలిస్తున్నారు.

లెనిన్ గ్రాడ్‌లోని అఖిల యూనియన్ మొక్కల పెంపకం విద్యాసంస్థలో ఉన్న భారతదేశపు 2,000 రకాలధాన్యపు విత్తనాల్లోంచి యీ విత్తనాలు సేకరింపబడ్డాయి. ఇటీవలి మాసాలలోనే భారతదేశంనుండి 400 రకాల విత్తనాలు వచ్చాయి.

ఈ సంస్థకు చెందిన విజ్ఞాన శాస్త్రవేత్తలు భారతదేశపు మొక్కలనూ, సోవియట్ దేశపు మొక్కలనూ సంకరపర్చి కొత్త రకం మొక్కను రూపొందించారు. ఈ రకం మొక్కలు త్వరగా పంటకు వచ్చి మొక్కవరాలుబడి నిస్తాయి.

విశాఖ రచయితల సంఘ మహాసభలు

విశాఖ టౌన్‌హాలులో సెప్టెంబర్ 30 అక్టోబర్ 1, 2 లలో

విశాఖపట్టణం, సెప్టెంబర్ 11

విశాఖ ప్రాంతంలో వుండే రచయితలను ఒక వేదికపై సమావేశపరిచి రచయితలసమస్యలు, ఉత్తమ రచనావకాశాలు, ప్రజల సాహిత్యాభివృద్ధికి మార్గాలు మున్నగు వివిధ విషయాలను గురించి మాట్లాడుకొనే అవకాశాన్ని కల్పించే నిమిత్తం రచయితల మహాసభలను జరపడానికి విశాఖ రచయితల సంఘం నిర్ణయించింది. ఈ మహాసభలు సెప్టెంబరు 30 అక్టోబర్ 1, 2 తేదీలలో జరుగుతాయి.

ఈ సమావేశంలో పాల్గొనవని విశాఖ జిల్లాలోని రచయితలందరూ విశాఖరచయిత సంఘ కార్యకర్తలు విజ్ఞప్తిచేస్తున్నారు.

సభలు విశాఖ టౌన్‌హాలులో జరుగుతాయి. రచయితల సమావేశం తప్పక కావ్యగానాలు సాహిత్యోపన్యాసాలు, గ్రంథ పత్రికావిష్కరణలు జరుగుతాయి.

ఉష్ణదేశాల అంటువ్యాధి నివారణకు కృషి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

[illegible] ఖండాలకు చెందిన [illegible] ఒక అంతర్జాతీయ [illegible] ఉష్ణకిస్తాన్ రాజధాని [illegible] లో ప్రారంభమయింది. వివిధదేశాలకు చెందిన 70 మంది ప్రతినిధులు మహాసభకు వచ్చారు. విదేశ ప్రతినిధులూ, సోవియట్ ప్రతినిధులూ ఉష్ణదేశాల్లోని అంటువ్యాధుల నివారణ సమస్యలగురించి చర్చిస్తారు.

ఉజ్బెకిస్తాన్ ఆరోగ్యమంత్రి రహీమోవతోవ్ మాట్లాడుతూ అతి ప్రాచీనకాలంలో, ఒకేతరంలో తమ దేశంలో కలరా, మశూచి, చలిజ్వరం, కంతవప్పె మొదలైన వ్యాధులు అంతమొందింపబడ్డాయని చెప్పారు.

కరీంనగర్‌లో స్వతంత్ర పార్టీ

పది శాసనసభ స్థానాలకుపోటీ

హైదరాబాద్, సెప్టెంబరు 11

కరీంనగర్ జిల్లాలో స్వతంత్రపార్టీ అభ్యర్థులుగా 10 మందిని శాసనసభకూ, పార్లమెంటుకూ పోటీ చేయించడానికితీర్మానించినట్లుతెలుస్తున్నది.

శ్రీ పి. రాజగోపాలయ్యదు ప్రభృతులు ఎన్నికల కార్యక్రమ పరిశీలనార్థం ఇక్కడకువచ్చి వేరళ్ళ వేములవాడ, బస్వవాడ గ్రామాలలో పర్యటించారు.

కరీంనగరంలో బస్సుల కొఱత

ఆర్. శంకరయ్య ప్రకటన

కరీంనగర్, సెప్టెంబరు 11

వస్తుతః ఇక్కడనుంచి వెళ్ళవలసిన బస్సులు సకాలములో వెళ్ళక ప్రయాణీకులకు ఇబ్బందులు తటస్థించాయి. దానికి ముఖ్యకారణము సరిపోయే బస్సులు లేవని ఉన్నమాటలో. చాలవరకు బస్సులు మరమ్మతులో వున్నవని వాటిని సరిచేసే వర్క్‌షాపు కార్మికులు లేరని తెలుస్తుంది. ఒక రూటులో వెళ్ళవలసిన బస్సులు వెళ్ళక వాటిని తగ్గించి పంపడం జరుగుతున్నది.

దినదినము పెరిగి పోవుచున్న ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు. బస్సులు సరియైన వేళకు వెళ్ళక పోవుటచేత ప్రయాణీకులు ఇబ్బందులకు గురి అవుతున్నారు బస్సుల సంఖ్య పెంచేబదులువాటిని తగ్గించటం చాల శోచనీయం.

కాబట్టి రోడ్డుకార్పొరేషన్‌వారు ప్రయాణీకుల ఇబ్బందులను గమనించి తగినన్ని బస్సులను ఏర్పాటు చేసి చెడిపోయిన బస్సులను త్వరలో మరమ్మతు చేసి ప్రయాణీకులకు సిద్ధపరచి ప్రయాణీకుల ఇబ్బందులను తీర్చగలందులకు కోరుచున్నాను.

అగణిత సంఖ్యలో సాంకేతిక నిపుణులు

దేశానికి అవసరమని రక్షణమంత్రి ప్రసంగం

హైదరాబాదు, సెప్టెంబరు 11

పారిశ్రామికంగానూ, ఇతర రంగాలలోనూ అభివృద్ధి పథకాలను కొనసాగించే తరుణంలో దేశానికి అగణిత సంఖ్యలో సాంకేతిక నిపుణులు, ఇంజనీర్ల అవసరం ఎంతైనా ఉన్నది. అని భారత రక్షణ మంత్రి శ్రీ వి.కె.కె. మీనన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

రక్షణ మంత్రి నరంగలో సాంకేతిక శిక్షణ సంస్థలను, రక్షణదళ కేంద్రాలను సందర్శించి ఇంజనీరింగ్ పాఠశాలలో ఉపన్యసిస్తూ పైవిధంగా అన్నారు.

ఈ సందర్భంలో కేంద్ర ఆరోగ్య మండలి కార్యవర సమావేశంలో పాల్గొనగా, దేశ సంక్షేమ దృష్ట్యా నిజాయతీతో, మానవత్వ దృష్టితో ఆరోగ్య పథకం సఫలం పనిచేయాలని హెచ్చరించారు.

శ్రీ మీనన్ వెంట ఉపమంత్రి శ్రీ రఘురామయ్యకూడా ఉన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ అభినందనలు తెలిపారు.

అనంతరం ఆంధ్ర ముఖ్యమంత్రితో కలిసి కేంద్ర మంత్రులు సైనిక వైద్యాలయాన్ని దర్శించారు.

పారిశ్రామిక రంగంలో శిక్షణ

అత్యవసరమని శ్రీ దారక్ వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 11

పారిశ్రామిక రంగంలో నిపుణులను తయారు చేసే అవశ్యకత ఎంతైనా ఉన్నదని ఉత్తర హిందూస్తాన్ పర్యటనానంతరం మాట్లాడుతూ స్థానిక వ్యాపారి శ్రీ హనుమాన్‌దాస్ దారక్ ఇక్కడ అన్నారు.

ఉత్పత్తికి వలసిన పెట్టుబడి, ముడిపదార్థాల పరఫర మొదలైనవి ఆంధ్రప్రదేశ్‌కు అధికంగానే ఉన్నాయనీ, సాంకేతిక నిపుణుల కొరత కారణంగా ఆ అవకాశాలను జారవిడువ కూడదని అన్నారు.

ఉత్తర హిందూస్తాన్‌లో చిన్న తరహా, మధ్య తరగతి పరిశ్రమల అభివృద్ధికి ఆయాప్రభుత్వాల సహకారమూ, యాజమాన్యానికి పనివారికిగల సౌహార్ద సామరస్యమే కారణమని పోర్కొన్నారు.

ఇనుము-ఉక్కు బైడులూ మొదలైన చిన్న పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నెలకొల్ప వచ్చునంటూ, పారిశ్రామికాభివృద్ధికి అధికారులు, పారిశ్రామికులతో ఒక సంఘం ఏర్పడాలని శ్రీ దారక్ సూచించారు.

కవిసమ్మేళనలో (శ్రీ) సంజీవయ్య

కాళిదాస శ్లోకాలకు జానుతెనుగు వినిపించారట

హైదరాబాద్, సెప్టెంబరు 11

స్థానిక నిజాంక్లబ్‌లో యిటీవల జరిగిన కవి సమ్మేళనలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కాళిగాన మహాకవి శ్లోకాల కొన్నిటికి తెలుగు అనువాదాలను వినిపించారు ముఖ్యమంత్రి ఉత్తమకవి అనేవిషయం మాపాఠకులకు విదితమే.

మొన్నటి త్రైభాషాకవి సమ్మేళనం రాష్ట్ర సచివాలయ అధ్యర్యాన జరిగింది.

వర్యశ్రీ మగ్దుం మొహియుద్దీన్, సులైమాన్ అరీబ్, సుందర్, షరీబ్, ఖయల్, రాజలింగం, పండిట్ వంశీధర్ వర్మ, హయ్‌రాత్ బదయూనీ, కాళీచరణ్‌రాహా, ఏకనాథ్ ప్రసాద్, గిరిజాశంకర్, సులైమాన్ ఖలీల్, శ్రీమతులు విద్యామిశ్రా, భానూ థైరా సయీద్. అప్రోఫ్ ప్రభృతులు ఈ సమ్మేళనలో పాల్గొన్నారు.

సమ్మేళనం ఏర్పాటుచేసిన శ్రీ సలావుద్దీన్ నాయర్ కృతజ్ఞతాభివందనలతో సమావేశం ముగిసింది.

ఉప ముఖ్యమంత్రి పర్యటన రద్దు

హైదరాబాద్, సెప్టెంబర్ 11

1961 సెప్టెంబరు 9 వ తేదీనుండి 1961 సెప్టెంబరు 21 వ తేదీ వరకు కృష్ణా గుంటూరుజిల్లాలో పర్యటించనున్న ఉప ముఖ్యమంత్రి తమ పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేశారు.

తెలంగాణాలో మద్య నిషేధం

శ్రీ సాధు సుబ్రహ్మణ్యాల, ఉమ్మెత్తల కేశవరావు సంయుక్త ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 11

తెలంగాణాకు కూడా మద్య నిషేధాన్ని వర్తింప చేయాలని శ్రీ సాధు సుబ్రహ్మణ్యం. శ్రీ ఉమ్మెత్తల కేశవరావు ఒకసంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

మద్యనిషేధాన్ని పూర్తిగా అమలు చేసే రాష్ట్రాలకు వచ్చే నష్టాన్ని భర్తీ చేసేందుకు కేంద్రం సహాయం చేస్తానని సిమ్మట కూడా, తెలంగాణాకు మద్య నిషేధాన్ని వర్తింప చేయకపోవటానికి కారణం కన్పించదని వారా ప్రకటనలో అన్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి తెలంగాణాలో మద్య నిషేధాన్ని అమలు చేస్తామని ప్రకటించగా, ఆర్థిక మంత్రి శ్రీ భ్రహ్మానందరెడ్డి దీనికి భిన్నంగా మాట్లాడారు.

అక్టోబరు 2 నుంచి ప్రారంభమయే మద్యనిషేధ వారోత్సవంలో తెలంగాణాకు కూడా దానిని వర్తింప చేయాలని ప్రజలు ఆందోళన చేయాలన్నారు.

రెడ్ అండ్ వైట్ క్లబ్ అధ్వర్యాన గణేశచతుర్థ్యుత్సవాలు

ఈ నెల 13 నుండి 17 వరకు హరికథల కాలక్షేపం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 11

స్థానిక రెడ్ అండ్ వైట్‌క్లబ్ (కవాడిగూడా) అధ్వర్యాన ఈ నెల 13 నుండి 17 వరకూ గణేశ చతుర్థ్యుత్సవాలు జరుగుతాయి. రోజు రాత్రి 7 గంటలనుండి హరికథలు, భజనలూ వుంటాయని క్లబ్ కార్యదర్శి శ్రీ యస్. శంకర్రావు తెలియజేస్తున్నారు.

కన్నడ మైత్రిసంఘం సమావేశం

నూతన కార్యవర ఎన్నికలు

సికిందరాబాద్, సెప్టెంబరు 11

శ్రీ హనుమంతరావు అధ్యక్షతన సికింద్రాబాద్ కన్నడ మైత్రి సంఘం తృతీయ వార్షిక సమావేశం హైదరబస్తీలో జరిగింది.

శ్రీ వాసుదేవరావు ప్రార్థనతో సభ ప్రారంభ మయింది.

సాహిత్య, నాటక రంగాలలో పలువురు ప్రముఖులనాహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలను ఈ సంఘం విజయవంతంగా నిర్వహించిందనీ, 7 గురు సభ్యులతో ప్రారంభమయిన ఈ సంఘంలో ఇప్పుడు వందమంది పైగా ఉన్నారనీ కార్యదర్శి శ్రీ నాగరాజరావు పేర్కొన్నారు.

పదవీ విరమణ జరుపుకున్న పూర్వ సంఘాధ్యక్షుడు శ్రీ రాజగోపాల్ సేవను శ్రీ నాగరాజరావు ప్రశంసించారు.

శ్రీ పాయమ్మ హోజరు పరచిన బ్యాలెన్స్ షీటు సభ ఆమోదించింది.

ఈ సంఘానికి శ్రీ యస్. ఆర్. సత్యనారాయణ అధ్యక్షుడు, శ్రీ కె. ఎల్. రావు ఉపాధ్యక్షులు శ్రీ హెచ్. జి. సాంబమూర్తి ప్రధాన కార్యదర్శి, శ్రీ కె. నాగరాజరావు సాంస్కృతిక శాఖ సహాయ కార్యదర్శి, శ్రీ హెచ్ ఆర్. హనుమంతరావు కార్యక్రమ శాఖ సహాయ కార్యదర్శి, శ్రీ నారాయణ అయ్యంగార్ కోశాధికారి, శ్రీ యం. ఎస్. సత్యనారాయణ లైబ్రేరియన్, ప్రఫుల్లా ఆసిస్టెంటు లైబ్రేరియన్‌లు, గానూ శ్రీయుతులు ఎస్. జి. రాజగోపాల్ టి. ఆర్. పెట్లూర్, కె. సుబ్బారావులు యాజమాన్య వర్గ సభ్యులు గానూ ఎన్నికయారు.

పూర్వాధ్యక్షుడు శ్రీ రాజగోపాల్, నూతనాధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. సత్యనారాయణ లు ప్రసంగించారు.

శ్రీ పాండమూర్తి వందనసమర్పణతో సభ ముగిసింది.

వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లుపై సెలెక్టు కమిటీ సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 11

1961 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లుపై జాయింట్ సెలెక్టు కమిటి ప్రథమ సమావేశం సెప్టెంబరు 16వ తేదీన సాయంత్రం 3 గంలకు హైదరాబాదు అసెంబ్లీ భవనంలో జరుగుతుంది.

పంచాయతీ బిల్లుపై సెలెక్టు కమిటీ సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 11

1959 వ సం. పు ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ బిల్లుపై జాయింట్ సెలెక్టు కమిటి తర్వాతి సమావేశం 1961 సెప్టెంబరు 18 వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాదు అసెంబ్లీ భవనంలోని కమిటి గదిలో జరుగుతుంది. మరునాడు కూడా కమిటి సమావేశమవుతుంది.

చండీఘర్ విమాన ప్రమాదం

రాజధానిలో సంచలన హేతువైనదని పరిశీలకుల ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ఈ వారంలో చండీఘర్ వద్ద విమాన పతనం జరిగిందని వెల్లడియైనవార్త విమానదళం పతనమైందనే వార్తకన్నా కూడా మరింత కంపాన్ని, సంచలనాన్నికలిగించింది రక్షణ శాఖ మంత్రివర్గంవారి విమాన పతనాన్ని భీతవదనులై తమ అతిసన్నిహితమైన వస్తుసామగ్రితో గుర్తించారు. దీని ఫలితం క్రొత్త ఢిల్లీలోని రష్యా రాయబారి కార్యాలయం కూడా గుర్తించింది,

మామూలుప్రకారం, యీ విమాన పతనం గురించిన వివరాలులేవీ వెల్లడికాలేదు. కాని యిది ప్రస్తుతం భారతవైమానిక దళంవారికి ప్రయోజనకారిగా ఉన్నది. యిటీవల రష్యా వారివద్ద కొన్న విమానాల్లో ఒకటి అయిన ఎ. ఎన్. 12 విమానం అని యిక్కడకి తెలియ వచ్చింది. ఇది ఎ.ఎన్ 12 విమానమే అయితేవిభిన్న రీతులో భారత వైమానిక దళానికి సంబంధించిన మంత్రివర్గం, వారూ. రష్యా రాయబారి కార్యాలయంవారు విచారణలు సాగించడం జరుగుతుంది.

వైమానిక దళానికి సంబంధించిన మంత్రి వర్గంవారు మాత్రం దీని అర్థిక నష్టం సాంకేతిక విషయాలు యివన్నీ పరిశీలిస్తారు.

కోటి రూపాయలు ఖరీదుచేసే ఈ విమానం రేమీ అంత చవుకైంది కాదు.విమానచోదకులకుశిక్షణ పరిగా యివ్వబడుతున్నదా లేదా అనే ప్రశ్న వస్తుందిప్పుడు. యిప్పుడు దీన్ని నడుపుతున్న అనేకులు రష్యా దేశంలో శిక్షితులైనవారు బహుశా అక్కడ వీరికిచ్చిన శిక్షణ చాలకపోయిందేమో? లేక విమానంలోనే యేదైనా లోపం ఉన్నదా?

మాస్కోలో శిక్షణ పొందిన భారతీయ విమాన చోదకులు యిక్కడికి వచ్చినతర్వాత భారతీయ విమాన చోదకు లనేకమందికి శిక్షణ యిస్తున్నారు. ఇంకా కొంతమంది రష్యా దేశీయులు యీ పనికోసం భారతదేశానికి రావడం విరు సరిహద్దు ప్రాంతాలలో ఎగరేందు కనుమతి యివ్వడం లోకపభలోనూ, పత్రికల్లోనూ అనేక తర్జన భర్జనలకు స్థానం యిచ్చింది.

ఇలాగేసోవియట్ హెలికాప్టర్ ఒకటి యింతకుముందు కొంత మువ్వను కలిగించింది. ఉత్తర సరిహద్దులోని కొండప్రాంతంలో మంచు కప్పబడ్డ అచోట యిరుక్కొన్న విమానాన్ని తీసేందుకు మరొక క్రొత్త యంత్రం బిగింపవలసి వచ్చింది.

రష్యాదేశపు ఎం.ఐ. 4 హెలికాప్టర్‌ను ప్రపంచంలో యే యితర మంచి హెలికాప్టర్‌తోనైనా పోల్చవచ్చు. కాని యింత తేలికైనా హెలికాప్టర్‌ను భారమైన పనులకు భారతదేశంలో వినియోగించడం అనే సమస్య యింకా పరిష్కరింపబడలేదు.అనేక విదేశ వాణిజ్యసంస్థలతో మన దేశానికి సరిపోయే ఒక యంత్రం కోసం సంప్రదింపులు జరిగాయి. ఫ్రెంచి వారితో ఒక సంవత్సరానికిపైగా యిలాంటి సంప్రదింపులు జరిగాయి. నీజంగానే అనేక పనుల్లో కాషలసినన్ని హెలికాప్టర్లు లేకపోవడం రాజధానిలోని నివాసులకు చాలా విచారాన్ని బాధను కలిగించింది.

వివిధ దశాల బ్రిటిష్, ఫ్రెంచి. అమెరికన్, రష్యన్ విమానాలను యాజమాన్యం చెయ్యడంలో భారత వైమానికదళంవారు ఎదుర్కొంటున్న కష్టాలు కొంతవరకు మన మర్చంచేసుకోవచ్చు.

చండీఘర్ వద్ద భారీయెత్తులో జరుగుతున్న రవాణా కార్యక్రమాలు భారత వైమానిక దళ వ్యక్తులకు కొంత కష్టతరంగానే ఉంటున్నాయి, మూడేండ్లలో పరిహద్దు ప్రాంతాలకు మనుష్యులను, వస్తు సామగ్రిని పంపించాలనే నిరయాన్ని రెండేండ్లలోపల పూర్తిచేయాలనడం శ్రీ కృష్ణ మీనన్ ఆదేశానుసారంగా సాంకేతిక రంగాల్లో అనేకకష్టాలు కలిగినప్పటికి భారత వైమానిక దళంవారు యీ కార్యక్రమాన్ని చాలావరకూ చక్కగా నెరవేర్చారు.

రాజకీయ బాధితుల సంతతికి విద్యా విరాళాలు

హైదరాబాద్ సెప్టెంబరు 11

రాజకీయ బాధితుల పిల్లలకు, మనుమలకు విద్యాగ్రాంటుకై ప్రభుత్వం అంగీకరించిన పథకాన్ని 1961-62 సంవత్సరం నుండి భారత జాతీయ సైనికోద్యమంలో పాల్గొన్న వారి పిల్లలకూ, మనుమలకూ, రాష్ట్రంలోని రాజకీయ బాధితుల పెంపుడు పిల్లలకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కారు బోల్తాపడి అనేకుల మరణం

జర్మనీతర కూడా కలదట

మోంజ (ఇటలీ) సెప్టెంబరు 11

బ్రిటిష్ దేశస్థుడు గెరాల్డ్ ఎస్మోర్ నడిపే కారు ఇటాలియన్ గ్రాండ్ ప్రిక్స్‌లోనికి ప్రవేశించిన కారణంగా అనేక మంది మరణించినట్లు తెలుస్తున్నది.

మరణించినవారిలో ప్రముఖ జర్మనీతార ఉల్ఫ్‌గాంగ్ వాక్‌ట్రిక్స్ కూడా ఉన్నదని తెలుస్తున్నది.

న్యాయస్థానవార్తలు

విధులు నిర్వర్తించని అధికార్లు

ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని న్యాయమూర్తి తీర్పు

పూనా, సెప్టెంబరు 11

ఇటీవలి వరదలలో 4 గురు అధికార్లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించనందుకు క్రిమినల్ ప్రొసీజరు కోడ్ 197 వ సెక్షన్ క్రింద వారిపై చర్యతీసుకొన్నారు. ఇలాంటిచర్య తీసుకోటానికి ప్రభుత్వ అనుమతి అవసరంలేదని మొదటి తరగతి న్యాయమూర్తి శ్రీ వి. యస్ కొల్హాల్ నేడు విచారణ సందర్భంలో అన్నారు.

ఈ అధికార్లు నేరం చేశారా అని తెలిసికొనేందుకు 202 సెక్షన్ క్రింద ప్రాథమిక విచారణ జరపాలనే సూచనను న్యాయమూర్తి తిరస్కరించారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు, కలెక్టరు కూడా యీ కేసులో ఇరుక్కున్నారు కాబట్టి, యీ విచారణను పోలీసులకు వదలకుండా, తానే స్వయంగా విచారిస్తానని కూడా న్యాయమూర్తి కొల్హాల్ అన్నారు.

జులై 12 న వచ్చిన వరదల సందర్భంలో కలెక్టరు, జిల్లా పోలీసుసూపరింటెండెంటు, పూనా డివిజను కమిషనరు, పురపాలకసంఘం కమిషనరు తమ విధులని నిర్వర్తించలేదని శ్రీ ఇంజనీరు న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు.

అధికార్లపై కేసును విచారించటానికి ముందుగా ప్రభుత్వ అనుమతి కావాలని అధికార్లతరపు న్యాయవాది శ్రీ బి. యం. తీర్కుండే వాదించారు. తమ విధులను నిర్వర్తించని అధికార్లను ప్రాసిక్యూట్ చేయటానికి ప్రభుత్వం అనుమతి అవసరంలేదని వాది తరపు వకీలు శ్రీ ఎ. జి ఖదే వాదించారు.

కుతుబ్‌మినార్ నుంచి దుమికి ఒకని మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

కుతుబ్‌మినార్ పైఅంతస్థునుంచి దుమికి ఒక యువకుడు నిన్న మరణించాడు.

మృతుని అచూకీ తెలిపే పత్రం కాని, కనీసం లేఖకాని తమకు దొరకలేదని పోలీసులు ప్రకటించారు.

ఒక బస్‌టికెటుమాత్రం దొరికింది దాని ఆధారంగా మృతుడు ఢిల్లీ రైల్వేస్టేషన్‌వద్ద బయలుదేరి వుంటాడని పోలీసులు ఊహిస్తున్నారు.

కుటుంబ మరణం

భోపాల్, సెప్టెంబరు 11

హోషంగాబాదువద్ద నర్మదా తీరాన నదులు కలిసేచోట నీటిమట్టం పెరగగా ఈ రెండు నదులమధ్య చిక్కుకొని ఒక కుటుంబం మొత్తం నీటమునిగిపోయారు. ఈ కుటుంబంలో మొత్తం 9 గురు సభ్యులున్నారు.

జయప్రకాశ్ లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

నిరాయుధీకరణపై లండన్‌లో జరిగే సమావేశానికి హాజరయ్యే నిమిత్తం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇక్కడనుంచి ఈ రోజు రాత్రి బయలు దేరారు

ఈ సమావేశాన్ని నిర్వహించే వారిలో ప్రముఖ బ్రిటిష్ తత్వవేత్త లార్డ్ బెర్ట్రాండ్ రస్సెల్ కూడా ఉన్నారు.

ఇండియాకు తిరిగి వచ్చే దారిలో శ్రీ జయప్రకాశ్ జెనీవా బెల్‌గ్రేడ్ లను సందర్శిస్తారు.

బ్రిటన్‌లో జర్మన్ సైనికులకు తర్ఫీదు

లండన్‌లోనిరసనప్రదర్శనం

లండన్, సెప్టెంబరు 11

జర్మన్ టాంకదళాలకు బ్రిటన్ శిక్షణ యిప్పించటానికి నిరసనగా నిన్న దాదాపు 800 వందలమంది ప్రజలస్థానిక పశ్చిమజర్మనీ రాయబార కార్యాలయంవద్దకు ఊరేగింపుగా వెళ్ళి ఒక నిరసన పత్రాన్ని అందజేశారు.

నాలుగు స్థానిక కమ్యూనిస్టు పార్టీలవారు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

లండన్ శాంతి ఉద్యమ సంఘంవారు అందజేసిన ఈ పత్రంలో ప్రపంచశాంతికిభంగకరమైనజర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ సైనిక తత్వానికి నిరసన ప్రకటించటం జరిగింది.

ప్రధానమంత్రి కార్యాలయం వదకుగూడా ఈ ఊరేగింపు వెళ్ళి మరొక నిరసన పత్రాన్ని అక్కడి వారికి అందజేశారు.

క్రీడాభూమి

అంతర్ కళాశాలల షటిల్ టోర్నమెంట్సు

నిజాం కళాశాల గెలుపు

హైదరాబాద్ సెప్టెంబర్, 11

అంతర్ కళాశాలలపై నల్పడితిల టోర్నమెంటులో ఉస్మానియా విశ్వవిద్యాలయంపై నిజాం కళాశాల విజయం సాధించింది

బాలికల పోటీలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విన్నర్సుగానూ ఉస్మానియా వైద్యకళాశాల రన్నర్సుగానూ గెలు పొందారు

గెలుపొందిన వారికి నిజాంకళాశాల అధ్యాపకులు శ్రీ హామీద్‌పాషా బహుమతుల ప్రదానం చేశారు.

గెమ్సు స్పోర్సు సంఘ కార్యదర్శి శ్రీ శామ్యూల్ మార్క్ వందన సమర్పణ చేశారు.

అంతర్విశ్వవిద్యాలయ ఆటల పోటీలు

ఫుట్‌బాల్‌లో ఉస్మానియా పాల్గొనవచ్చునట

హైదరాబాద్ సెప్టెంబర్ 11

అన్నామలై విశ్వవిద్యాలయం నిర్వహించే దక్షిణ మండలి అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పందెములో పాల్గొనే ఉస్మానియా విశ్వవిద్యాలయ జట్టుకు శ్రీ గులాంమహమూద్ హుస్సేన్‌ఖాన్ నాయకత్వం వహిస్తారని తెలుస్తున్నది.

కేరళ, ఉత్కళ విశ్వవిద్యాలయాల జట్టుతో ఉస్మానియా జట్టు సెప్టెంబరు 26 న ఆడుతుంది ఉస్మానియా జట్టు ఇక్కడ నుంచి సెప్టెంబరు 21 న బయలుదేరుతుంది

ఈ జట్టులో సాయంకళాశాలకు చెందిన శ్రీయుతులు ఎ. మోహియుద్దీన్ మహ్మద్ ఇస్మాయిల్ అన్సారీ, బల్‌రాజ్, అరీఫ్‌బాకరీ నిజాం కళాశాల విద్యార్థులు శ్రీయుతులు లియాఖత్ హుస్సేన్, వి.యం కాంతరాజ్ అజ్మత్. వలీం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీయుతులు యం. మోహన్‌రెడ్డి, దావూద్‌హవన్, నిస్సార్, ఖలీలుదీన్‌లూ సికిందరాబాద్ కళాశాల విద్యార్థి అన్వరుల్-ఉరూ-కళాశాలవిద్యార్థి శ్రీ బసీత్‌లు పాల్గొంటారు.

అమ్మకంయత్నం సవరణ పట్ల పత్రికుల నిరసన

అక్టోబరులో అఖిలాంధ్ర పత్రిక మహాసభ

(మా ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 11

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ వాణిజ్య సంస్థల ప్రతినిధులు శ్రీ బచ్చు వెంకటేశ్వరు అధ్యక్షతను సమావేశమై ప్రభుత్వ ఇటీవల సవరించిన అమ్మకపు పన్నును తీవ్రంగా నిరసిస్తూ ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలని తీర్మానించారు.

ఈసవరణల బిల్లుపై తమ అమోదముద్రి వేయరాదని ఈ ప్రతినిధులందరూ ఆంధ్రప్రదేశ్ గవర్నరును కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు

ఇందు విషయమై గవర్నరుతో సంప్రదించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి కూడా వీరు నిశ్చయించారు

అక్టోబరు 11న విజయనగరంలో అఖిలాంధ్ర పత్రికుల మహాసభ జరిపి దీనిని ప్రతిఘటించడానికి తీర్మానించారు.

సూర్యదేవ్ ఆరోగ్యం

అమితాందోళనకరం

అమృత్‌సర్ సెప్టెంబరు 11

యోగిరాజ్ సూర్యదేవ్ ఆరోగ్య పరిస్థితి విషమించిందనీ దగ్గువల్ల ఈ పిరి పీల్చుకోవడం కష్టమయిపోయిందనీ, కళ్ళు తిమ్మిరి మొదళ్ళ వరకు వ్యాపించిదనీ నేటి సాయంత్రం డాక్టర్లు ప్రకటన చేశారు.

అకాలీల ఆరోపణపై అశోకమెహతా ప్రకటన

బికనీర్, సెప్టెంబర్ 11

సిఖ్కుల పట్ల వివక్షణ చూపుతున్నారన్న అకాలీల ఆరోపణను తానంగీకరించజాలననిప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా నేడిక్కడ ఒక బహిరంగ సభలో వ్యసంగిస్తూ అన్నారు

భాషా ధారక రాష్ట్రాలను ఏర్పరచడానికి ప్రభుత్వం అమోదించింది కనుక పంజాబీలకు ప్రత్యేకంగా ఎందుకు ఒక రాష్ట్రం ఉండకూడదో తనకు అర్థం కావడం లేదన్నారు.

వేయిరూపాయల మాస్కిపోల్డ్ పేపర్

అపహరణ చౌకిదారు అరెస్టు

హైదరాబాదు, సెప్టెంబరు 11

వేయిరూపాయల విలువగల 248 మానిపోల్ కాగితం కట్టలను అపహరించాడనే నేరంపై కలెక్టరు ఆఫీసు చౌకిదారు ఉదయసింగును పోలీసులు అరెస్టు చేశారు

దాదాపు 90 కట్టలు పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

ఇంటికప్పు కూలి చంటిబిడ్డ మరణం

ఇద్దరికి గాయాలు

హైదరాబాదు, సెప్టెంబరు 11

వలుకనామాలోని పంపీర్‌గంజ్ ప్రాంతంలో ఒక ఇంటికప్పు కూలి ఒక బిడ మరణించినట్లు ఇద్దరు గాయపడినట్లు తెలుస్తున్నది.

మొగల్‌పురా అగ్నిమాపకదళంవారు ఆ ఇద్దర్ని రక్షించి అనుపత్రిలో చేర్చారు జిలా అగ్నిమాపక దళాధికారి శ్రీ శంకర్‌లాల్ రక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కాకినాడ, బందరు రేవుల అభివృద్ధి

జాతీయ రేవుసంస్థ సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ఈ నెల 22 న సమావేశంకుదిరే జాతీయరేవు సంస్థ దేశీయ సమావేశంలో, తృతీయ ప్రణాళికలో రేవు పటణాల అభివృద్ధిని గురించి పరిశీలిస్తారు.

బొంబాయిరేవు మినహాయించి మిగిలిన రేవుల అభివృద్ధికై రు. 80 కోట్లు కేటాయించారు.

కాకినాడ, బందరు కృష్ణపట్నం రేవుల అభివృద్ధి విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని సూచనలు పంపింది. కాకినాడనుంచి పిఠాపురం వరకు, నెల్లూరు నుంచి కృష్ణపట్నం వరకు మీటరు గేజిరైల్వేలైను వేయాలని, గుంటూరు - బందరులైనును బ్రాడ్‌గేజి లైనుగా మార్చాలనికూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించింది.

ఈ సూచనలను యీ నెల 22 వ జరిగే సమావేశంలో పరిశీలిస్తారు.

యుద్ధ ప్రమాదం లేదు

రష్యన్ విలేకరులతో నెహ్రూ గోష్ఠి

మాస్కో, సెప్టెంబర్ 11

ప్రపంచ పరిస్థితులలో క్షీణత ఏర్పడి యు

వ్యాపార సరళి

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్ : (4255)

సోమవారం, 11-9-1961

100 కిలో (గాముల తూకంలో

పసుపు బియ్యం	67-00	78.00
ముతక బి:	55.00	57.00
అక్కుళ్ళు	57-00	61-00
19 నెంబరు బి:	58-00	60-00
గోట్టు		
24 నెం. బి:	65-00	67-00
యస్.టి.టి. బి:	63-00	65-00
కుసుమ బి:	60-00	61-00
టి. 12	62-00	63-00
డి. బి.	61-00	62-00
తెల్ల జొన్నలు	34-00	38-00
తట్టె జొన్నలు	29-00	34 75
పచ్చ జొ:	26.50	28 50
పసుపు	114.00	120-00
కందులు	40-00	44 50
ఎర్ర కందులు	35-00	37-00
పెసలు	32-00	38-00
మినుములు	46-00	49-00
అంకలు		30-00
పెసగలు	42.50	47-00
ఉలవలు	31-00	34 00
బొల్లం	30-00	41-00
మిర్చి	90-00	180-00
కొత్తమిర్చి		
లింతవండు	60-00	90-00
ఉలిగడ్డ పా:	32-00	41-12
ఉల్లిగడ్డ కొ:	25-00	30-00
గోధుమ	54.50	58.50
పుట్ట గోధుమ	59-00	60-00
కుసుమలు	44-00	47-00
నువ్వులు	85-00	104-00
ఆలాపిపలుకు	80-00	84-50
,, పెదది	112-00	115-00
అముదాలు	66-00	67-00
పత్తిగింజలు	32-00	35-00
మానె 10 కి.గ్రా	20.50	
పెద కందిపప్పు	57-00	60-00
చిన్నకందిపప్పు	52-00	58-00
మినప పప్పు	68-00	72-00
పెసరపప్పు	52-00	54-00
పెసగ పప్పు	54-00	—
శనిశెనగపప్పు	51-00	53-00
లంకపప్పుకొత్తది	38-00	41-00
ధనియాలు కొ:	35-00	40-00
జీలకర్ర పా:	65-00	75-00
ఇలాచికాయ	37-00	38-00

దబ్బడ భూమయ్య వారాయణ

వెండి బంగారం వగలవర్తకులు

సిద్దంబర్ బజార్

(ఫోన్ : 5260)

తేజాపు బంగారం	145-25
కిపాన్ మార్కు బిళ్ళ	145-50
వెండి వంద తులాలకు	237-50
,, తు 1 కి	2.40
నవరత్న	94.00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, సెప్టెంబరు 11

బులియన్:	
వెండి రెడీ	204.20
వాయిదా	204 50
బంగారం రెడీ	125.00
వాయిదా	124 50
నవరత్న	95.00
వస్త్రి రెడీ (క్వింటల్‌ధర)	
బెంగాల్ దేశీ రు.	229.00 263.00
ధోలేరా	213.00 219.00
జరిల్లా	229.00 256.00
విజయాప్రోప్	259-00 298.00
విదేశీ	
కార్నాక్	1650.00 1950.00
మాడాస్	1850.00 1790.00
మానెగింజలు (వాయిదా)	
అముదాలు (పె)	166 50
(మా)	163 00
ఆవిశె (పె)	86 50
(పత్తి గింజలు (పె)	91-25
మానె గింజలు (రెడీ)	
వేరుపెనగ పెదది	44 00
,, (నిజాం)	46 00
కొరమాండల్	47.00
ఆవిశె (పెదది)	38 75
(చిన్నది)	36-75
అముదాలు (మద్రాసు)	33 37
(పెదది)	32 25
వేరుశనగ మానె.. (రెడీ)	19 80
ఆవిపెనూని (రెడీ)	17-60
అముదం మొదటి పట్టు	15 00
రెండవ రకం	14 60
కొబ్బరి నూనె	24 50
కర్పూరం (రెడీ)	22 00
లవంగాలు (,,)	337.00
మిరియాలు (,,)	215 00
పొడవరం (,,)	255.00
రాగి (తుక్కు)	220.00
సీసం	70.00
తుత్తునాగం	160.00
తగరం	166-00
150 డి ఇటలీ	18-78
120 డి ,,	19 01
150 డి జపాన్	22-04
120 డి జపాన్	20-39

బెర్లిన్‌పై సమితి ఆధిపత్యం

పశ్చిమజర్మనీ సుముఖత

వాషింగ్టన్, సెప్టెంబరు 10

బెర్లిన్‌పై ఒక రూపంలో సమితి ఆధిపత్యం ఉండాలనే మాటవరకు పశ్చిమజర్మనీప్రభుత్వం సమ్మతించగలదని అమెరికాలోని పశ్చిమజర్మనీ రాయబారి శ్రీ విల్హెం గ్రీవె అన్నారు

పశ్చిమబెర్లిన్ స్వేచ్ఛకు నాలుగు రాజ్యాల హామీ ఇప్పట్లో తప్పనిసరి అని ఆయన ఒక టెలివిజన్ గోష్ఠిలో అన్నారు అయితే పశ్చిమబెర్లిన్‌పై సమితికి అధికంగా అధికారాలుండటానికి పశ్చిమజర్మనీకి అభ్యంతరం లేదన్నారు

బెర్లిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభిస్తుందని తను విశ్వసించనన్నారు

గంగానది వరదలు

పాట్నా సెప్టెంబరు 10

గత మూడురోజుల నుంచీ గంగానది నీటిమట్టం అతివేగంగా పెరిగి పాట్నా జిల్లాలోని అనేక గ్రామాలు మునిగిపోయాయి

గత 24 గంటల్లో గంగానది నీటి మట్టం 11 అంగుళాలు పెరిగింది ఇంకా పెరుగుతూనే ఉన్నది.

మాంఘీర్ జిల్లాలో ఒక వంద పైళ్ళు పస్తీర్ణంలో వరదలు ప్రవహిస్తున్నాయి.

సాంఘిక విద్య దేశానికి ముఖ్యం

(o)

అఖిలభారత బేసిక్‌విద్యా సమ్మేళనంలో కేంద్ర విద్యామంత్రి శ్రీమాలి అభిభాషణ

పచ్‌మారీ, సెప్టెంబరు 11

సాంఘికావసరాలకు ఉపయోగపడే విద్య దేశానికి అత్యంత ప్రయోజనకారి అని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీ శ్రీమాలి నిన్న 14 వ అఖిలభారత బేసిక్ విద్యా సమ్మేళనకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ప్రభుత్వంచే నియమింపబడిన పంచుల జేశంలోని అన్ని పాఠశాలలనూ 'బేసిక్ పాఠశాలలుగా మార్చాలని సిఫార్సు చేసిందనీ, జీతిపత్రులతో విద్యార్థులకు శాస్త్రీయ విధానం దృష్ట్యా పురోభివృద్ధి సాధించే అవకాశానికి బేసిక్ విద్య ముఖ్యావసరమని సూచించిందని శ్రీమాలి వివరించారు.

పారిశ్రామిక పురోభివృద్ధి, శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాల అనవరత వృద్ధి మానవతా విలువలను విస్మరించటానికి పరోక్షంగా దోహదం చేశాయని వీరన్నారు.

గ్రామాలకు మాత్రమే బేసిక్ విద్య పరిమితం చేయటం వల్ల కాలతప్పు జరిగిందని, పట్టణాలకు గూడా ఈ విద్యా విధానం విస్తరించాల్సిన అవశ్యకత ఎంతైనా వున్నదన్నారు.

మధ్యప్రదేశ్‌లో పాఠశాలలో కాలభాగం బేసిక్ విద్యాబోధనకనుకూలంగా మార్చిడి చేయటం జరిగిందనీ తృతీయ పంచవర్షీయ కాలంలో కళాశాలల్లో ఈ మార్పు చేపట్టటం జరుగుతుందనీ వీరు తెల్పారు. క్రొత్తగా కొన్ని బేసిక్ విద్యాశిక్షణ పాఠశాలలను నెలకొల్పటం. ఉపాధ్యాయ శిక్షణ కళాశాలన్నిటినీ బేసిక్ కళాశాలలుగా మార్చివేయటం యితరరాష్ట్రాలలోగూడా అవతికాలంలో సంభవమని వీరు తెలియజేశారు.

బేసిక్ విద్యావిధాన ప్రాచుర్యానికి యితోధిక కృషిసాగిస్తున్న అఖిలభారత సర్వసేవాసంఘాన్ని మంత్రి ప్రశంసించారు.

శ్రీ జి. రామచంద్ర ఈ సమ్మేళన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మధ్యప్రదేశ్ విద్యామంత్రి వివిధప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులకూ, అతిథులకూ స్వాగతమిచ్చారు.

మెదకుజిల్లా కాంగ్రెసు వ్యవహారాలు

శ్రీ రంగారెడ్డి వైఖరి సమర్థన

హైదరాబాద్, సెప్టెంబరు 10

మెదక్ జిల్లా కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయంలో ఉపముఖ్య మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి వైఖరిని సమర్థిస్తూ 9 పంచాయతీ సమితులు, మండల కాంగ్రెస్ నాయకులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

కేవలం వర్గతత్వము, అభిమానమే జిల్లా కాంగ్రెస్ నిర్ణయంలో ప్రముఖ పాత్ర వహించాయనీ, ప్రజానాయకుల అభిప్రాయాలను వీరు నిరక్ష్యం చేశారనీ యీ ప్రకటనలో అన్నారు.

జిల్లా కాంగ్రెస్ నిర్ణయాలను ప్రదేశ్ కాంగ్రెస్ సంఘంకాని, పార్లమెంటరీ బోర్డు కాని పాటించవనీ వారు ఆశించారు.

ఈ సంయుక్త ప్రకటనలో యీ క్రింది వారు సంతకాలు చేశారు:

సంగారెడ్డి మండల కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు శ్రీ పి. హనుమంతరెడ్డి, ఇస్మాయిల్‌ఖాన్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. విశ్వనాథం కొండాపూరు మండల కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి జహీరాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి వరప్రసాదరెడ్డి డిగ్వేల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకరప్ప, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గౌరిశంకర్ బ్రహ్మచారి, పటంచేరు మండల కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నరసింహారెడ్డి మిరాపూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు, మెదక్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జగపతిరావు

Edited and published by K R Nandagopal L.M.B.E. for Proprietors at the "Deccan Chronicle Press' 36 Sarojini Devi Road Secunderabad and printed by K. R. Pattabiram, B.A.

రేపే బ్రహ్మాండమైన విడుదల!

విశ్వశాంతి పిక్చర్స్ వారి

★ విప్లవ స్త్రీ ★

(తెలుగు)

దర్శకత్వం తిరుముగం

సంగీతం పామర్తి

★

సంభాషణలు సముద్రాల (జూనియర్)

పాటలు సముద్రాల (సీనియర్)

నటీనటులు : ఆనందం, ఎమ్ ఆర్. రాధ, పుష్పలత.

రీగల్ ★ రాహత్ ★ రాజేశ్వర్

భద్రతాబాద్ ముషీరాబాద్ సికిందరాబాద్

ఆటల సమయాలు : 6-15, 9-30.

— అన్నపూర్ణ పిక్చర్స్ రిలీజ్ —

పంజాబీసుబా సమస్య: జెంకిన్స్ మధ్యవర్తిత్వ సూచన హాస్యాస్పదం

(o)

ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

పంజాబీ సుబా సమస్య పరిష్కారం నిమిత్తం ఒక విదేశీయుడు మధ్యవర్తిత్వం నెరపాలన్న మాస్టర్ తారా సింగ్ ప్రతిపాదన "అసంబద్ధం" అని శ్రీ నెహ్రూ నేడు పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో అన్నారు.

టాష్కెంట్ నుంచి విమానంలో ఇక్కడకు రాగానే పత్రికా ప్రతినిధులు అయనను తారాసింగ్ ప్రతిపాదన గురించి ప్రశ్నలు అడిగారు

పంజాబీసుబా సమస్యను మధ్యవర్తి తీర్పుకు కాని లక్ష్యరాజ్య సమితికి కాని సమర్పించాలన్న ప్రతిపాదనను వేయలేదు అని తారాసింగ్ ప్రకటించారని తాను భావిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు

అలాంటి ప్రకటన ఏదీ తారాసింగ్ చేయలేదు అని పత్రికా ప్రతినిధులు అనగానే శ్రీ నెహ్రూ ఇలా అన్నారు మన ప్రభుత్వానికి సంబంధించిన అంశాలలో విదేశీయులతో న్యాయ్ని మనం జోక్యం అది బాలా అసంబద్ధ"

అల్ప సంఖ్యాకులను యింకా నమ్మటంలేదు

లక్నో సెప్టెంబరు 11

14 సంవత్సరాలు స్వాతంత్ర్యం అనుభవించిన తరవాతగూడా అల్ప సంఖ్యాకులను అధిక సంఖ్యాకులు నమ్మకపోవటం వారిపట్ల తమకుగల బాధ తలను నక్కిమంగా నిర్వర్తించకపోవటం కోవనియమని ఉత్తర ప్రదేశ్ ముస్లింలీగ్ అధ్యక్షుడు పాల్ ఖిక్ అలీమ్‌సాదిక్ నిన్న విచారం ప్రకటించారు.

పార్టియన్ శకానికి చెందిన అపరూపపత్రాలు

లెనిన్‌గ్రాడ్, సెప్టెంబరు 11

పద్ధ, ఆసియాలోని ప్రాచీన కాలపు పార్టియన్ సామ్రాజ్యానికి చెందిన అపరూపమైన 2,400 పత్రాలు వ్రచురింపబడుతున్నాయి లెనిన్‌గ్రాడ్ పాచ్య విద్యాధ్యయన పేత్తలైన ఇగోర్ లికనోవ్, వాడిమీర్ వి వెసిత్స్కీయా పత్రాలను పరిష్కరించి ప్రచురణకు తయారు చేశారు

ఈ గ్రంథంలో బాగ చెప్పబడిన పత్రాల ఛాయాచిత్రాలు వారి రష్యన్ అంగ అనువాదాలు వ్యాఖ్యానాలు, పార్టియన్ భాష నిఘంటువు ఉంటాయి పార్టియన్ సామ్రాజ్యం క్రీస్తుకు పూర్వం 3 వ శతాబ్ది మొదలుకొని క్రీస్తు తర్వాత 3 వ శతాబ్ది వరకూ పరిలసించింది పశ్చిమం మొత్తంమీద అధిపత్యాన్ని సంపాదించటానికి యత్నించిన రోమన్ సామ్రాజ్యాన్ని పార్టియన్ సామ్రాజ్యం ప్రతిఘటించింది

పికింద్రాబాద్ సెప్టెంబరు 11

రానున్న ఎన్నికల దృష్ట్యా అఖిలభారత రిజర్వుల్ పార్టీ నాయకులు వచ్చే వారంలో ఇక్కడకు వస్తారు

ఉజ్బెక్ భాషా సమస్య పరిష్కార విధానంపట్ల నెహ్రూ ఆసక్తి

(o)

మదాం నస్రిద్దినోవా, శ్రీ అలియోవ్‌లతో చర్చలు జరిపినట్లు నెహ్రూ ప్రకటన

టాష్కెంట్, సెప్టెంబర్ 11

ఉజ్బెక్‌లో స్థానిక భాషా సమస్యను ఏవిధంగా పరిష్కరించారు అన్న అంశం పైన ఆ రాష్ట్ర మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ ఎ. ఐ. అలియోవ్‌తో శ్రీ నెహ్రూ చర్చలు జరిపారు. రష్యన్ భాషలోని సాంకేతిక పదాలను ఉజ్బెక్ భాషలో ఏవిధంగా సంకలనం చేసుకున్నారు అని అడిగి తెలుసు కున్నారు.

ఉజ్బెక్ భాషా సమస్య వంటి సమస్యే భారత దేశంలో కూడా వున్నదని శ్రీ నెహ్రూ శ్రీ అలియోవ్‌తో అన్నారట

ఉజ్బెక్ అధ్యక్షురాలు మదాం యాల్గార్‌న నిదినోవాను అంతకు ముందు కలుసుకుని ఇష్టాగోష్ఠి జరిపారు.

అనంతరం నగరంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. మధ్యాహ్నం పశుపాలక పేద్యక్షేత్రాన్ని సందర్శించారు. శ్రీ నెహ్రూ గౌరవార్థం శ్రీ అలియోవ్ ఒక విందుచేశారు.

భారతీయులపట్ల రష్యా ప్రజలు వ్యక్తపరచిన మైత్రీభావాన్ని ప్రదర్శిస్తున్నారనే తనకు విశ్వాసంకల్గిందని శ్రీ నెహ్రూ మదాం నస్రిదినోవాకు తెలియజేశారని "టాస్" ప్రకటించింది.

"యుద్ధమే కనుక ప్రారంభమైతే మన కలలన్నీ కల్లలైపోతాయి మన క్రమమంతా వ్యర్థమైపోతుంది. మనం ప్రస్తుతం అణుయుగంలో వున్నాం ప్రపంచ ప్రజాళిక సుఖసంతోషాలను, మెరిరకం జీవన పరిస్థితులను ఈ యుగం కల్పించగలదు లేదా సమూలంగా నాశనం చేసివేయగలదు" అని శ్రీ నెహ్రూ అన్నారని "టాస్" ప్రకటించింది.

370 లక్షల వ్యయంతో పింప్రీఫ్యాక్టరీ అభివృద్ధి

హిందూస్థాన్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడి

బొంబాయి, సెప్టెంబరు 11

తృతీయ పంచవర్షీయకలో రు. 370 లక్షల వ్యయంతో పింప్రీ వద్ద నున్న హిందుస్థాన్ యాంటిబయోటిక్స్ ఫ్యాక్టరీ అభివృద్ధి కార్యక్రమం చేర్చబడిందని మేనేజింగ్ డైరెక్టరు శ్రీ యస్ టి రాజా తెలిపారు

రెసిడెన్షియల్ కాలనీలో బాడ్మింటన్ హాలుకు క్రికెట్ మాజీ కెప్టెన్ శ్రీ విజయ మర్చంట్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ రాజా పైవిధంగా తెలిపారు.

నగరంలో నేడు

బిఎయిస్, తదితర అనుబంధ పరీక్షలకు హాజరయే విద్యార్థుల నిమిత్తం ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టభద్రుల సంఘ ఆధ్వర్యాన రేపు సాయంకాలం 6 గంటలకు ఎన్టిబిఎస్ గ్రౌండ్స్‌లోని సంఘ కార్యాలయంలో ప్రొ: పి వర్ సుధాకర్‌రావు 'ప్రజాస్వామ్య పాలనలో నాయకత్వ సమస్య' అను అంశంపై ప్రసంగిస్తారు.

కోస్గీలో ఉల్లికూలి ముగురి మరణం

జలల్‌పూర్, సెప్టెంబరు 10

కోస్గీగ్రామంలో కుండపోతవానలవల ఇల్లుకూలి ముగురుబిడ్డలు మృతిచెందినట్లు తెలుస్తున్నది

ఈ వానల వల వెస్ గంగ మిస్రీ బాగ్ పన్ వదులు మళ్ళీ పొంగుతున్నాయి

ఈ వరద దెబ్బతిన్న ప్రాంతాలలో రక్షక దళాలకు చేర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి ఈలోగా ఇక్కడి జనాన్ని తరలించడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు

హిరాకుడ్‌లో నీటిమట్టంఅతి కష్టంమీద తగ్గుముఖం పట్టింది

కటక్‌లోని మరక్షిత స్థావరాలకు సుమారు 5 వేలమందిని చేర్చారు

ఒరిస్సా అగ్నిమాపక దళాలూ సైనికశాఖ కలిసి పల్లపు ప్రాంతాలనిటిని యంత్రాలతో తోడుతున్నారు

కటక్ కలక్టర్లమధ్య రేలు ప్రయాణాలు తిరిగి ప్రారంభమయాయి.

కనుమలో వాగన్ కూలి 9 మంది మృతి

(o)

షిల్లాంగ్-షిల్లాంగ్ రహదారిలో దుస్సంఘటన

5 గురికి గాయాలు

షిల్లాంగ్ సెప్టెంబరు 11

14 మంది ప్రయాణీకులున్న ఒక సేమన్ వాగన్ ప్రమాదవశాత్తూ 2 వేల అడుగుల కిందకు పడిపోవడంతో 9 మంది మరణించారు. 5 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఈ దుస్సంఘటన గత శుక్రవారం షిల్లాంగ్-షిలాంగ్ రహదారిపైన జరిగింది 2 వేల అడుగుల లోతుగల కనుమలోకి వాగన్ కూలిపోయింది ప్రమాదం సంభవించిన చోటుకు పోలీసుదళంవారు హుటాహుటిన వెళ్ళారు 9 మృతదేహాలను వెలికితీశారు 5 గురు క్షతగాత్రులను షిల్లాంగ్ సివిల్ ఆసుపత్రిలో చేర్చారు వాగన్ డ్రైవర్ పరిస్థితి విషమంగా వుంది ప్రమాద కారణాలను గురించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విమాన ప్రమాదంలో 83 మంది మృతి

62 శవాల దొరికినవైనం

డబ్లిన్, సెప్టెంబర్ 11

అమెరికన్ డి సి. 6 విమానం పన్నాన్ నదిపద నిన్నటిరోజున ప్రమాదానికి గురికావటంతో మొత్తం 83 మంది మరణించినట్లు రెడ్‌క్రాస్ సహాయకదళం తెలియజేసింది ఇప్పటికి 62 శవాలు విలియ తేలినట్లు తెలిసింది.

మరణించినవారిలో 8 మంది స్త్రీలట నది ప్రవాహవేగం ఎక్కువగా వున్నందున మిగిలినవళవాలకై వెదకటం కాస్త్రాలికంగా వాయిదా పడింది.

చీనాబ్‌లో 17 మంది మృత్యు

పెమాల్ కోట్ సెప్టెంబరు 11

చీనాబ్‌నదిలో (పశ్చిమ పాకిస్తాన్) పడవప్రమాదం సంభవించి 17 మంది మునిగిపోయినట్లు తెల్సుస్తున్నది.

దక్షిణధ్రువ మండల యానం

రష్యాబృందం సంసిద్ధత

మాస్కో, సెప్టెంబరు 11

ఒక సోవియట్ వైజ్ఞానిక దళం దక్షిణ ధ్రువమండలంలోపలకు 1500 కిలోమీటర దూరం వెళ్లడానికి సన్నాహాలు పూరిచేసిందని అంటార్కిటిక్‌లోని సోవియట్ "మిర్నీ" స్థావరంనుండి వార వెలువడింది ఈ బృందం ట్రాక్టర్లూ, మంచుపై నడిచే బళ్లూ, శాస్త్రవిజ్ఞాన పరికరాలతో బయలు దేరుతుంది ఈ బృందం భూవైజ్ఞానిక పరిశోధనలు సాగిస్తుంది

వసంతకాలం రాకతో వాతావరణం వెచ్చగా అయాక సెప్టెంబరు నెలాఖరున యీ బృందం "మిర్నీ" నుండి బయలు దేరి రెండుమూడు మాసాలపాటు తిరిగివస్తుంది.

ఈ బృందం, సముద్రమట్టానికి 3 కిలోమీటర్ల ఎతు జీరోకుదిగువ 40.50 డిగ్రీల సెంటిగ్రేడ్ వాయు ఉష్ణోగ్రత గల ప్రదేశాలలో పరిశోధనలు సాగిస్తుంది.

పశ్చిమ ఇరియన్ విముక్తికి చర్యలు

ఇండోనేషియా వైమానిక దళానికి ఆదేశం

జకార్తా సెప్టెంబర్ 10

పశ్చిమ ఇరియన్‌కు డాచ్‌పాలన నుంచి విముక్తి కల్పించటానికిగాను అవసరమైన చర్యలు గైకొనవలసిన దిగా ఇండోనేషియా ప్రభుత్వం వైమానిక దళాలను ఆదేశించినట్లు నేడు ప్రకటించారు

అంతరాతీయ పరిస్థితి విషమంగా ఉన్నందున ఈ సన్నాహాలు అవసరమైనాయని వైమానిక దళ ప్రతినిధి ఒకరు అన్నట్టు అంటారా వారా సంస్థ ప్రకటించినది

భోపాల్, సెప్టెంబర్ 10

ఇచట శుక్ర శనివారముల నుండి కుంభ వోతగా కురుస్తున్న వరాల మూలంగా సుమారు వంద కచ్చా ఇళ్ళు కూలిపోయి ధ్వంసమయాయి

ఈ రెండు రోజులలోను 5 అంగుళాల వానపురిసింది ఈ ఏటివానలు దీనితో మొత్తం 40 అంగుళాలు కురిసాయి.

బందరు విద్యుచ్ఛక్తి శాఖ స్వాధీనానికి మరికొంత గడువు

ప్రభుత్వానికి అభ్యర్థన

మచిలీపట్నం సెప్టెంబరు 11

బందరు పురపాలక సంఘం యొక్క విద్యుచ్ఛక్తిశాఖను ప్రభుత్వం స్వాధీనపర్చుకొనుటకు కాలము సమీపించినందున మరో మూడునెలల పొడిగింపవలసిందిగా ప్రభుత్వము వారిని కోరుతూ, శ్రీయుతులు పన్నాల వేణుగోపాలరావు, ఎ వి. రామారావు, వి. వెంకటస్వామివాయుడు గారు యిటీవల విజయవాడలో పబ్లిక్ పర్యటన మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి కలుసుకొని విజ్ఞప్తిచేయగా మంత్రి అంగీకరించినట్లు తెలుస్తున్నది యిదివరలో, మార్చి నెలలో తీసుకొనవలసి నప్పుడు పురపాలక సంఘంవారు కోరాగా ప్రభుత్వం వారు గడువునిచ్చారు. (స్వ.వి.)

దొండమూడి పంచాయతీఅధ్యక్షుని రద్దుచేస్తూ ఉత్తరువు

హైదరాబాద్, సెప్టెంబరు 11

దొండమూడి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బలిజేపల్లి వెంకటేశ్వర్లును ఆ పదవి నుంచి ఈ నెల 16 నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది

స్వేచ్ఛకు భంగంలేకుండా సత్యాన్ని మథించాలి

పోప్ విజ్ఞప్తి

రోమ్ సెప్టెంబర్ 11

భగవంతుని యెదుట నిజాయితీ తమ పశ్చాత్తాపపు తీర్పు చెప్పేందుకు చరిత్రకారులువ్వారని యెరిగి, అధ్యక్షులు ప్రపంచంపట్ల తమ ధర్మాన్ని పక్షమంగా నిర్వహించి, ప్రపంచంలో శాంతిని సుప్రతిష్ఠితం చేయాలని పోప్ జాన్ నిన్న యిక్కడ విజ్ఞప్తి చేశారు.

పోప్ యీ విజ్ఞప్తిని తమ వేదపై నిశ్శబ్ద భవనంనుంచి గావించారు. అది ప్రపంచదేశాలకు రేడియో టెలివిజన్‌లద్వారా ప్రసారమైంది.

"అల్పప్రయోజనానికి తాపీయరాదు యథేచ్ఛగా, నిండు హృదయంతో సంప్రదింపులు, చర్చలద్వారా సత్యమైన పరిష్కారాలు గైకొనవాన్నారు.

శ్రీవారు :

ఏ. వి ఎమ్ వారి

* భూదేవి *

ప్రభాత్ - హైదరాబాద్

2 45 6.15, 9 30.

ఆజాద్ కాశ్మీర్ పరిగణనకు ఖుర్షీద్ తాపత్రయం

(o)

కాశ్మీర్ విమోచనకు ప్రత్యక్షపోరాటం సాగిస్తారట

కరాచీ, సెప్టెంబర్ 11

వచ్చే అధ్యక్ష ఎన్నికల అనంతరం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరుకు స్వతంత్ర ప్రతిపత్తిని ఆపాదించి, పాకిస్తాన్ తదితర దేశాలచే వ్యాయబద్ధమైన రాజ్యంగా గుర్తించబడే అవకాశానికి తాను యత్నించనున్నట్టు ఆజాద్‌కాశ్మీర్ అధ్యక్షుడు నిన్న ప్రకటించాడు

ప్రత్యక్ష పోరాటానికై తాము సన్నాహాలను పెద్దం చేస్తున్నట్టు, యువకులందరికి తగిన శిక్షణ ఏర్పాట్లు చేయనున్నట్టు గూడా వీరు ప్రకటించారు.

రావల్పిండిలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ వారు పైవిధంగా వెల్లడి చేశారు.

వచ్చే నెలలో జరిగే ఎన్నికలను పరిశీలించేందుకు తాము రావటంగాని, లేక ప్రతినిధిని పంపటంకాని జరగవనని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డు వీరు విజ్ఞప్తి చేశారు పాకిస్తాన్ ప్రభుత్వంద్వారా తమ ఆహ్వానాన్ని సమితి ప్రధానకార్యదర్శికి అందజేస్తామని వీరు తెల్పారు.

ప్రత్యక్ష పోరాటంతోనైనాసరే ఏవిధంగానైనా ఆక్రమిత కాశ్మీర్ విమోచనానికి కృషిచేయటమే తమ ప్రధాన ధ్యేయమని ఎన్నికలప్రచారాలలో వివరించినట్లు వీరు వ్యక్తీకరించారు.

కేంద్రప్రభుత్వ సిబ్బంది పిల్లలకై పాఠశాలలు

దేశమంతటా నెలకొల్పనున్నట్లు డాక్టర్ శ్రీమాలి ప్రకటన

పచ్‌మారి, సెప్టెంబరు 11

బడిలేకుండా గురియయ్యే కేంద్ర ప్రభుత్వసిబ్బంది పిల్లల కోసం దేశమంతటా హిందీ ఆంగ్ల బోధనాభాషలు గాగల పాఠశాలలను నెలకొల్పాలని భారత ప్రభుత్వం యోచిస్తున్నట్టు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి పచ్‌మారిలో పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ప్రకటన

హైదరాబాద్‌లో గోల్కొండ రోడ్ దానక్ నగర్ గుడిమల్కాపురం రెవెన్యూ గ్రామంలోనున్న జేర్పన్‌లో 289/7వర్వే నెంబరులో మునిసిపల్ రికార్డులలో 12-2-710 నుంచి 712 వరకు నెంబరును కలిగి "బోస్సాన్"గా వ్యవహరించబడుతున్న ఆవరణ, అందులో నిర్మించబడి ఉన్న అంతస్తుల భవనం బాలీహౌస్ గ్యారేజీలు ఇతర కట్టడాలు బావులు మొదలైన వాటన్నిటితోసహా నెం 16 ఇండస్ కోర్, 18-ఎ రోడ్, వర్సోవా, బొంబాయి-1 చిరునామాలో నున్న వాటి స్వంతదారు శ్రీ పురుషోత్తమదాస్ కేవల్‌రామ్ పంజాబీ (తండ్రి కేవల్‌రామ్) నుంచి నా క్షయింబు ఇనగంటి మహాలక్ష్మమ్మ (భర్త శ్రీ గురవయ్య)గారు కొనడానికి ఒక ఒప్పందం చేసుకున్నారు. ఎవరికైనా వదరు ఆస్తిపై హక్కు, లువుట యితే దిగువ సంతకం చేసిన వారికి క్రింద తెలిపిన చిరునామాలో ఈ రోజు నుంచి 10రోజులలోగా తెలియజేయవలెను ఆ తర్వాత వచ్చే అక్షేపణలు ఎంత మాత్రం పరిశీలించబడవు ఈ 10 రోజుల గడువు పూర్తి అయిన తర్వాత రిజిస్ట్రేషను వ్యవహారం పూర్తి చేసుకోబడుతుంది

(సం) కె సూర్యనారాయణ
6 2 655 భద్రతాబాద్ అడ్వొకేట్
హైదరాబాద్
తేదీ: 11.9.1961.